# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18, జూలై 2025 16 పేజీలు




ఫుడ్ పాయిజన్ తో 40 మంది

## విద్యార్థులకు అస్వస్థత

గురుకుల విద్యాలయంలో వైద్య పరీక్షలు

ఐదుగురు విద్యార్థుల పరిస్థితి విషమం

జగిత్యాల ఆస్పత్రికి తరలింపు

చికెన్ లో కారం ఎక్కువ కావడంతో అస్వాస్తత

2 లో..



# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు

జలవివాదాలపై.. రెండు రాష్ట్రాల సిఎంల సమావేశం.. బిజెపి ప్రభుత్వ తొలివిజయం

కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్‌కుమార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వం జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం భారత ప్రభుత్వ తొలివిజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సంజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి



2 లో..






# నిబంధనలకు పాతర

పేరుకే చెత్త శుద్ధి

కానరాని చెత్త బయో మైనింగ్ నిబంధనలు

శుద్ధి చేసిన చెత్తను బయటకు తరలించని వైనం

పేరుకే భయో మైనింగ్

గత ప్రభుత్వంలో టెండర్ల నిర్వహణ

ఇప్పటికి 5 కోట్ల చెల్లింపులు

బయో మైనింగ్ పనులపై పలువురు అగ్రహం

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త** మున్సిపాలిటీలలో తడి చెత్త పొడి చెత్త సేకరించి దానిని భయమైనింగ్ చేసి అందులో నుండి వచ్చిన చెత్తను నిబంధనల ప్రకారం తరలించి చెత్త వృధా కాకుండా చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది కానీ బయో మైనింగ్ నిర్వహించే ఎ జెన్సీ వారు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి



# కాంగ్రెస్ పాలనలో ఎవరూ.. సంతోషంగా లేరు

అసెంబ్లీ ఎన్నికల్లో నా కోసం పని చేశారు

స్థానికంలో మీ కోసం పని చేస్తాను

సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి చారిత్రాత్మకం

అన్ని ఎన్నికల్లో ఇప్పటి వరకు మనమే గెలిచాం

గ్రామాల్లో సమస్యలపై పోరాటం చేయాలి

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు

**సిరిసిల్ల బ్యూరో, జూలై 17, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో నా కోసం మీరు పని చేశారు...స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ కోసం పని చేస్తానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులతో స్థానిక సంస్థల ఎన్నికలపై కెటిఆర్ సమావేశం



2 లో..

## బనకచర్లపై.. తలోమాట చెప్పడం సరికాదు..

(మొదటి పేజీ తరువాయి..)

సంజయ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను కేంద్ర ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న అభిమతంతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని, ఎవరిపై ఎక్కువ, తక్కువ మక్కువలు లేవని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏపి ప్రభుత్వంతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని కృష్ణ నీటి జలాలను తాకట్టు పెట్టిందని బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ఆరోపించారు. కాళేశ్వరంలో ఏస్థాయిలో అవినీతి జరిగిందో.. అధికారుల అక్రమ ఆస్తులే నిదర్శనమని బండి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసిఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుందని బండి తీవ్రంగా దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో రెండు రాష్ట్రాలు తలోమాట చెప్పడం ఎంతమాత్రం సరికాదని హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జలవివాదాలను సమరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రభుత్వ విజయం అన్నారు. ఇరు రాష్ట్రాలు వేరు వేరు ఎజెండాలతో సమావేశానికి హజరయ్యారని, అయినప్పటికి ఆయా ఎజెండాలోని అంశాలపై నిపుణులు ఉన్నతాధికారులతో కేంద్ర ప్రభుత్వం ఎక్స్ పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం జలవివాద విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పూర్తిగా స్వాగతిస్తున్నానన్నారు. ఏళ్ల తరబడి రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలు ఉన్నాయని, దీనిని బూచిగా చూపి కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయని బండి తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఫెసిలిటేటర్ పాత్రను పోషించిందన్నారు. నిన్న కేంద్రంలో మీటింగ్‌లో తర్వాత రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్లపై భిన్నభిప్రాయాలు ఆశర్చమేసిందన్నారు. లోపల ఏం జరిగిందో, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పష్టం చేయాలని నిన్న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసిన విషయాన్ని బండి సంజయ్ గుర్తు చేసారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేరు వేరుగా సొంత ఎజెండాతో మీటింగ్‌కు హజరైయ్యారు. కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమేనని, సమస్యను సమారస్యంగా పరిష్కారించుకోవాలనే ఉద్దేశంతో ఇరు రాష్ట్రాల సిఎంలతో మీటింగ్ పెట్టిందన్నారు.

కేంద్రానికి ఎలాంటి సొంత ఎజెండాలేదని, ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించాలన్నదే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశమని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. కేంద్ర ప్రభుత్వం ఇంత మంచి నిర్ణయం తీసుకున్న కనీసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కృతజ్ఞతలు తెలుపకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. జలవివాదాలపై బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు విడ్డూరమని, గతంలో ఆ ప్రభుత్వం కృష్ణ జలాలను ఏపికి తాకట్టు పెట్టిన విషయాన్ని బండి సంజయ్‌కుమార్ గుర్తు చేసారు.

### బిజెపిలో గ్రూప్‌లు లేవ్.. ఉన్నదల్ల మోది గ్రూప్ ఒక్కటే..

భారతీయ జనతా పార్టీలో ఎక్కడ ఏ స్థాయిలోనైన ఎలాంటి గ్రూప్‌లు లేవని, ఉన్నదల్ల మోది గ్రూప్ ఒక్కటేనని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కష్టపడేవారందరికి నిధులు ఇస్తున్న. గ్రూప్‌ల పేరుతో రాజకీయాలు చేస్తే.. వారికి పార్టీ టికెట్ ఇచ్చే ప్రసక్తేలేదని మంత్రి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. పార్టీ కోసం పనిచేయకుండా బండి సంజయ్ వర్గమని ఎక్కడ మాట్లాడిన వారికి టికెట్లు రావని స్పష్టం చేసారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో బిజెపి స్టాండ్ చాలా క్లీయర్‌గా ఉందని, 42శాతం పూర్తిగా బిసిలకే అందజేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి, బిల్లును ఒప్పించే బాధ్యత మేము తీసుకుంటామని, 42శాతం రిజర్వేషన్లలో 10శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తానంటే ఒప్పుకునే ప్రసక్తేలేదని బండి సంజయ్ స్పష్టం చేసారు. బిసిల ముసుగులో తెలంగాణలో ముస్లింలందరికి నూటికి నూరు శాతం రిజర్వేషన్లు అందించే కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 51శాతం బిసి జనాభా ఉందని అందులో 32శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తాననడం ఎంత వరకు కరెక్ట్‌అని బండి సంజయ్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని బండి సంజయ్‌కుమార్ ఎద్దేవ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ బోయినపల్లి ప్రవీన్‌కుమార్, జిల్లా సెక్రటరి నర్సింహరాజు, ఆకుల రాజేందర్, ఎర్రబెల్లి సంపత్‌రావు, పుప్పాల రఘు, శీలం శ్రీనివాస్‌లతో పాటు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలకు పాతర

(మొదటి పేజీ తరువాయి..)

ఐదు మున్సిపాలిటీ లు ఉన్నాయి.కాగా బయో మైనింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందనీ పలువు అభ్రిహం వ్యక్తం చేస్తున్నారు.కాగా గత ప్రభుత్వం ఏజెన్సీ ద్వారా చెత్తను బయోమైనింగ్ చేయడానికి టెండర్లు ఆహ్వానించగా ఓ ఏజెన్సీ చెత్త ను బయో మైనింగ్ చేయడానికి టెండర్ దక్కించుకున్నది పట్టణ శివారులోని నూకపల్లిప్రాంతంలో చెత్త పడేసేందుకుఏర్పాటు చేశారు. తడి, పొడి చెత్తనువేర్వేరు చేయాలని అవగాహన కల్పిస్తున్నా..+ ఆశించిన మేరకు ఫలితం కనిపించడం లేదు.తడి, పొడి చెత్త వేరు చేయాలని నిబంధనల్లోస్పష్టంగా ఉన్నప్పటికీ డంపింగ్ యార్డుల్లో పడేయడం, దానికి అగ్గి రాజుకోవడంతో అటుపొగ, ఇటు దూళి సమస్యతో ఆ సమీపంలోనిప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్‌యార్డులో ఉన్న కంపోస్ట్ షెడ్లుగానీ, పొడి వన రుల కేంద్రంగానీ, నిరుపయోగంగా ఉన్నట్లుతెలుస్తోంది. ఈ డంపింగ్ యార్డులో పొడివ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోవడంతోపరిసర ప్రాంతాల ప్రజలు కాలుష్యం,దుర్వాసనతో ఇబ్బందులకుగురవుతున్నారు.చేయని బయోమైనింగ్‌డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్న బయోమైనింగ్ ప్లాంట్ నిర్మించేందుకు గత ప్రభుత్వంలో టెండర్లు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో టెండర్‌ప్రక్రియ చేశారు. జగిత్యాల మున్సిపాలిటీనీ ఓ ఏజెన్సీ వారు దక్కించుకున్నారు.దాదాపు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కానీ బయోమైనింగ్ పూర్తిస్థాయిలో చేపట్టడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగిత్యాముమున్సిపాలిటిలో రోజుకు సుమారు 60 టన్నుచెత్త వెలువడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో తడి 20 టన్నులు, పొడి చెత్త 15టన్నులు, హజోర్డాన్ 4 టన్నులు, శానిటరి వేస్టటన్ను, మిక్స్డ్ వేస్ట్ 20 టన్నులు వెలువడుతుందంటున్నారు. డంపింగ్ యార్డులో టెండర్ పూర్తయ్యిపటి నుంచి బయోమైనింగ్ ప్రారంభమైనప్పుడు1,44,649టన్నుల చెత్త ఉంటే బయోమైనింగ్‌ద్వారా 89 వేల 600 మెట్రిక్ టన్నులు బయోమైనింగ్ చేసినట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.ఇంకా 44 శాతం చేయాల్సి ఉంది. ఇంకా పూర్తిస్థాయిలో భయో మైనింగ్ కాలేదు. బయోమైనింగ్ పూర్తిగా నిలిచిపోయినట్లుతెలుస్తోంది. దాదాపు రూ.5 కోట్లు వెచ్చించినట్టికీ పూర్తిస్థాయిలో కాకపోవడం విమర్శలకుతావిస్తోంది. దాదాపు నిత్యం 60 టన్నులు వెలుదుతుండడంతో బయోమైనింగ్ చేయకపోవడంతోఇంకా పేరుకుపోతూనే ఉంది. గతంలో టెండర్ఎక్కడికక్కడ పేరుకుపోతున్న ప్టై.. ఇబ్బంది పడుతున్న ప్రజలుడంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తడంపింగ్ యార్డును ఆనుకుని ఉన్న న్యాక్ సెంటర్ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో బయోమైనింగ్ చేపడితేనే ఇబ్బందులు ఉండవని పేర్కొంటున్నారు.బయోమైనింగ్పై ఆరోపణలు...బయోమైనింగ్పై పట్టణ ప్రజలు పూర్తిస్థాయిలో పనులు చేయలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో జగిత్యాలఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బయో మైనింగ్ నిబంధనల ప్రకారం పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. రూ.5 కోట్లు వెచ్చించినప్పటికీపూర్తిస్థాయిలో కాకపోవడమేంటని ప్రశ్నించారుఏజెన్సీ వారు 18/2/ 2025 బయో మైనింగ్ మిషన్లతో వెళ్లిపోయినారువాస్తవంగా బయోమైనింగ్ చేశాక అందులో వెల్లిసన్నవు మట్టిని వ్యవసాయదారులు, ప్లాస్టిక్‌గ్లాస్లు, ఇతర ప్యాక్టరీలకు తరలించాల్సి ఉంటుంది. అలాగే సీఎన్డీ వేస్ట్ (మట్టి, గోడలకు సంబంధించిన) మున్సిపాలిటీలో ఎక్కడైతే గుంతలుఉన్నాయో అక్కడ పోయాల్సి ఉంటుందనిమున్సిపల్ అధికారులే పేర్కొంటున్నారు. కానీఅది మచ్చుకు కన్పించడం లేదన్న ఆరోణలున్నాయి. బయోమైనింగ్ ద్వారా చెత్త నిల్వలనుకనుమరుగు చేయాలని అధికారులు భావించినా దాన్ని తరలించకపోవడంతోసమస్య తీవ్రతరంగా మారింది. వెదజల్లుతున్న చెత్త దుర్వాసన....యార్డుల్లో నిత్యం పొగలు అంటుకుని ఆచెత్త కుప్పలు చుట్టుపక్కల ప్రాంతాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి.సమీపంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లుజిల్లాకేంద్రంలో నిత్యంవెలువడే చెత్త : 60 టన్నులుతడిచెత్త, 20 టన్నులుపొడి చెత్త 15 టన్నులు అజార్డర్స్ 4 టన్నులు ,సానిడేషన్ ఒకటాను మిక్స్ వెస్ట్ 20 టన్నులు ప్రతిరోజు సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలిస్తుంటారు.నిబంధనల ప్రకారం చెత్తను కాల్చకూడదు. ఆపొగ వస్తే మనుషుల గుండె, ఊపిరితిత్తులపైప్రభావం పడుతుంది. మనుషుల ఆరోగ్యంతోపాటు పర్యావరణాన్ని దెబ్బతీసే కాలుష్య కాకాల్లో పీఎం 2.5, పీఎం 10 నైట్రోజన్ ఆక్సైడ్, సర్ యాక్సైడ్ ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.గొల్లపల్లి రోడ్డు నల్లగుట్ట వద్ద డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం, చెత్త ఊరుకుపోవడంతో బయో మైనింగ్ చేయకుండానే బయోమైనింగ్ అయినట్లు ఉన్నదని పలువురు పేర్కొంటున్నారునర్సి ంగాపూర్ ప్రాంతంలో డంపింగ్‌యార్డు వద్దబుల్ బెడ్రూం ఇళ్లు, న్యాక్ కేంద్రాలు ఆనుకునేఉండటం, ఆ డంపింగ్ యార్డులో బీడీ, సిగరెట్ పడేస్తున్నారో.. ఇతర కారణాలతోనో తెలియదు కానీనిత్యం మంటలు అంటుకుంటున్నాయి. ఇట్టి విషయాలపై అధికారులుచర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఎవరు సంతోషంగా లేరు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించి దిశనిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలో ఎవరు కూడ సంతోషంగా లేరని ఇచ్చిన ఏ ఒక్క హమీని కూడ అమలు చేయలేదని ఆరోపించారు. బనకచర్లపై చంద్ర బాబునాయుడు, రేవంత్‌రెడ్డిలు కలిసి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బనకచర్ల మీటింగ్ అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హజరు కారని వారి కార్యాలయం ప్రకటించిన తరువాత కొద్దిపేటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు బనకచర్లపై రేవంత్‌రెడ్డి అంగీకరించారని ప్రకటించినట్లు తెలిపారు. గురు శిష్యులు బాబు, రేవంత్‌లు నీళ్ల విషయంలో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే కాంగ్రెస్ భయపడుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హమీని అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడ సంతోషంగా లేదని కాంగ్రెస్ వాళ్లు కూడ గెలుస్తామని అనుకోలేదని అనుకోకుండ వచ్చిన అధికారంతో ఆగం అవుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల దుకాణాల ముందు చెప్పులు పెట్టి నిలుచుండే పరిస్థితి మళ్లీ వచ్చిందని గతంలో కెసిఆర్ సమయానికి ఎరువులను సిద్దంగా ఉంచారని గుర్తు చేశారు. కెసిఆర్ ఉన్నప్పుడు మధ్యమానేరు బ్రిడ్జి కింద కూడ నీళ్లు ఉండేవని ప్రస్తుతం ఎడారిని తలపిస్తుందన్నారు. కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలతో భూముల దరలు విపరీ తంగా పెరిగాయని కెసిఆర్ ఇచ్చిన హమీలలో ఒకటికి రెండింతలు ఇస్తామని అడ్డగోలు హమీలిచ్చి అధికారంలోకి వచ్చారని పెర్కొన్నారు. తాను సిరిసిల్లకు వస్తే సంతోషపడుతానని ఒక్క రూపాయి పంచకుండ, మందు ఇవ్వకుండ గెలుపొందడం గర్వంగా ఉందని కెటిఆర్ తెలిపారు. పరిపాలన పరంగా సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి చారిత్రాత్మకమని చెప్పారు. సిరిసిల్లలో ఏ ఎన్నికయిన తిరుగులేదని ప్రతి కార్యకర్తకు, నాయకునికి అండగా ఉంటానని కెటిఆర్ భరోసా ఇచ్చారు. ప్రజలంత కెసిఆర్ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని ఇలాంటి పనికిమాలిన నాయకులు ఉంటారని తెలిస్తే అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రభుత్వాన్ని రీకాల్ చేసే అంశం పెడుతుండేనని తెలిపారు. బిఆర్ఎస్‌ను వదిలి పోయిన ఎమ్మెల్యేలు వస్తామంటే కెసిఆర్ తీసుకోవడం లేదని వెల్లడించారు. ప్రతి ఎంపిటిసీ, జడ్పిటిసీ అన్ని స్థానాల్లో మనమే గెలువాలని పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 269 జడ్పిటిసీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలువబోతుందని ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజాశక్తికి భయపడాల్సిందేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సీటు కోసం పోటీ నడుస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్‌లు తెరిస్తే కాంగ్రెస్ నాయకుల గుండెలు అదరాలన్నారు. అధికార పార్టీకి దీటుగా పని చేయాలని మన గెలుపే వారి బలుపుకు సమా దానం అన్నారు. గ్రామాల్లో అనేక సమస్య లున్నాయని వాటిపై పోరాటు చేయాలని పిలుపు నిచ్చారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ బీసీ సోద రులను మళ్లీ మోసం చేస్తుందని పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది సాధ్యమ వుతుందని కెటిఆర్ తెలిపారు. బీసీలకు లక్ష కోట్లు పెడుతామని అనేక హమీలిచ్చి మర్చిపో యారని విమర్శించారు. బండి సంజయ్ బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లీంలను తీసివేయాలని అ ంటున్నారని జనగణనతో పాటు కుల గణన చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ఎంత సేపు మత విద్వేషాలు లేవడం తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో మనమే ప్రధాన ప్రతిపక్షమని బీసీ డిక్లరేషన్‌పై అందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు నా కోసం పని చేశారని ఇపుడు మీ గెలుపు కోసం నేను పని చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు కొండూరి రవీందర్‌రావు, జిందం చక్రపాణి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ తో 40 మంది విద్యార్థులకు అస్వస్థత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామములోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ వలన 40 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారు 5 విద్యార్థుల పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల మాత శిశు సంరక్షణ కేంద్రంలో పీడియాట్రిక్ వార్డుకు తరలించారు అడ్మిట్ అయిన విద్యార్థినిలు 12 సంవత్సరాలలోపు పిల్లలు కాగా మిగతా 40 మంది విద్యార్థినిలు 12 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండడం వలన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం వద్దనే వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందించారు దీనిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున వండిన చికెన్ లో కొంచెం కారం మసాలా ఎక్కువ అవ్వడం వలన జీర్ణం కాక కడుపునొప్పి అజీర్ణ సమస్యలతో కొంతమందికి వాంతులు రావడం జరిగిందని ప్రస్తుతం వాళ్ల పరిస్థితి నిలకడంగానే ఉందని పేర్కొన్నారు

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలం కొండపలకల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన బొల్లం శ్రీనివాస్ ఇంటిని సందర్శించి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయడంతో కొండపలకల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ ను ఆ పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే రాక ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ.. బొల్లం శ్రీనివాస్ కు నేను ఉన్నాను అంటూ.. ఎమ్మెల్యే పూర్తి భరోసా ఇచ్చారు. నిరుపేదలే ప్రాతిపదికగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని చెప్పారు. అందులో భాగంగానే బొల్లం శ్రీనివాస్ కు ఇల్లు మంజూరు చేశామని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఇందిరమ్మ ఇంటికి అర్హుడు కావడం వల్లనే అతనికి ఇల్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే చెప్పారు. శ్రీనివాస్ మాదిరిగా బీఆర్ఎస్ తోపాటు ఇతర పార్టీలకు చెందిన 270 మందికి ఈ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమన్నారు. నిరుపేదలకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. పార్టీలు శాశ్వతం కాదని, మానవత్వమే ముఖ్యమని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడైనప్పటికీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని కొనియాడారు. ఇల్లు నిర్మాణం కొనసాగుతోందని, ఇందిరమ్మ పథకంలో భాగంగా తొలి దఫా బిల్లు కింద లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. తనకు సహరిస్తున్న ఎమ్మెల్యేకు, పార్టీ స్థానిక నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, నల్లగొండ రాములు, మాడ తిరుపతిరెడ్డి, దూలం వీరస్వామి, కోంద్ర సురేష్, బండి సంపత్, శ్రీనివాస్ రెడ్డి, పి.మొగిలి, కడారి ప్రభాకర్, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, రామకృష్ణ, కనకం కుమార్, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి రూ. 1.61 కోటి నిధులు మంజూరు

◆ మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. ఒక కోటి, 61 లక్షలు నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన ఒక్క కోటి 61 లక్షల రూపాయలతో రంగపేట గ్రామంలోని గోదాం వద్ద సీసీ రోడ్లు, గోదాముకు ఇరువైపుల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. రైతుల సౌకర్యం కోసం గోదాం అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తా లపెల్లి సంపత్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామిడి శ్రీనివాస్ రెడ్డి, టేకుమల్ల అంజయ్య, దాసరి శ్రీనివాస్, సహదేవ్, ఏర్కొండ రాజు, మైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పాకాల వందన, దేవయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర సురేష్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఓదెలు, గుడాల మహేందర్, ల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:

పెద్దాపూర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని భూపాలపట్నం, నాగులపల్లి, చీమలపేట, తేలుకుంట విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే సంబంధించి డిపో మేనేజర్ తో మాట్లాడి ఈ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోజ్జ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

◆ పోలీసుల అదుపులో 7 గురు, రూ. 3వేల 670 స్వాధీనం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3వేల 670నగదు, 7 మొబైల్ ఫోన్స్, 7 బైక్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## కారు ఢీకొట్టడంతో గేదె మృతి

ప్రభాత వార్త కోనరావుపేట

కారు ఢీకొట్టడంతో పాడి గేదే మృతి చెందింది. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ శివారులో కారు ఢీ కొట్టడం వల్లే పాడి గేదే మృతి చెందిందని అనుమాన వ్యక్తం చేస్తున్నారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన జవ్వాజి రాజు పాడిగేదే మామిడిపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన మేతమేస్తుండగా. కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు చేస్తున్నారు పాడి గేదే మృతి చెందిన చెట్ల పొదల్లో కారు కూడా ఉండడంతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాడి గేదె మృతి చెందడం వల్ల రైతుకు లక్ష రూపాయలు నష్టం వాటిలినట్లు బాధిత రైతు తెలిపారు.

## నూతన జిల్లా వ్యవసాయాధికారికి సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా నూతన వ్యవసాయాధికారిగా వచ్చిన బి.శ్రీనివాస్‌ను జిల్లా టిఎన్‌జీఓల సంఘం, ఎంప్లాయీస్ జెఏసి అధ్యక్షుడు బొంకూరి శంకర్, తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో అధికారులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వ్యవసాయాధికారి బి.శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ జిల్లా కార్యవర్గ సభ్యులు మహేందర్, శ్రీధర్, శ్రీనివాస్, ఎడిఎలు శ్రీనాథ్, అంజనీ, డిఎఓ ఆఫీస్ స్టాఫ్, ఎఇఓల ఐక్య వేదిక అధ్యక్షుడు వినయ్ కుమార్, కార్యదర్శి పూర్ణ చందర్, కోశాధికారి రాకేష్, కార్యవర్గ సభ్యులు కె.ప్రశాంత్, డి.ప్రశాంత్, రాకేష్, వినీత్, రవితేజ, గణేష్, కల్పన, సువర్చల, అరవింద్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### పట్టపగలే వెల్గటూర్ మండల కేంద్రంలో యువకుడి దారుణ హత్య

వెల్గటూర్ ప్రభాతవార్త



వెల్గటూర్ మండల కేంద్రంలో కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ (26 )అనే యువకుడు గురువారం రోజున దారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల సమాచారం మేరకు కిషన్ రావుపేట గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన యువతని గత కొంతకాలంగా వేధిస్తున్నాడని సమాచారం. ఈ విషయంలో యువతి కుటుంబ సభ్యులకు గత కొంతకాలంగా తీవ్ర గొడవలు జరుగుతున్నాయి. ఇరు వర్గాల గొడవల విషయంలో ఇదివరకే పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాయని సమాచారం. తరచుగా యువతిని వేధిస్తుండటంతోనే యువతి కుటుంబ సభ్యులుఆటో లో ఎక్కించుకొని తీవ్రంగా దాడి చేసి కోటిలింగాల రోడ్డులోని పాత వైన్స్ వెనకాల కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసి పొలంలో పడేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు .హత్యకు సంబందించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ దర్యాప్తులో డి.ఎస్.పి రఘు చందర్ సిఐ రామ నరసింహారెడ్డి స్థానిక ఎస్సై ఉమాసాగర్ ఘట స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుడుంబా తయారు చేసిన, విక్రయించిన చట్టపరంగా చర్యలు

- మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్
- నలుగురు గుడుంబా విక్రేతల బైండోవర్

ముత్తారం, ప్రభాతవార్త



గుడుంబా తయారు చేసిన, రవాణా చేసి, విక్రయించిన చట్టపరంగా చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ హెచ్చరించారు. ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్, ఖమ్మంపల్లి, జిల్లెల్లపల్లి, మచ్చుపేట తెనుగుపల్లి గ్రామాల్లో మంథని ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించి, నలుగురు గుడుంబా విక్రేతలను పట్టుకొని తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ముందు గురువారం బైండోవర్ చేశారు. గుడుంబా తయారీ, అమ్మకంపై మంథని ఎక్సైజ్ పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా గ్రామాల్లోని అనుమానిత వ్యక్తుల ఇండ్లలో సోదాలు నిర్వహించారు. గుడుంబా అమ్ముతూ పట్టుబడిన సిద్ధ రాజేశ్వరీ, నల్లాల నందు, నక్క రమేష్, నలివేల ప్రసాద్‌లను తహశీల్దార్ ఎదుట ఒక సంవత్సరం కాలానికి లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుపై బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ గుడుంబాపై ఎలాంటి సమాచారం ఉన్న 8712658820 నెంబర్‌కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. తనిఖీలు నిర్వహించిన వారిలో సిబ్బంది రాజ్‌కుమార్, మహేందర్, నిరంజన్, హేమలత, రవి ఉన్నారు.

# నంగి దేవేందర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

గల్ఫ్ ఎన్ఆర్ఐ అడ్వైజరీ బోర్డు సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి పై టిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అనుచరులు దాడి చేసి కొట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన వారి కుటుంబీకులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5 లక్షల రూపాయల ఎక్స్ఛ్రేషియా చెల్లిస్తున్న విషయం తెలిసిందే ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా గల్ఫ్ ఎన్నారై పాలసీ కింద డబ్బులు ఇవ్వలేదని అసత్య ఆరోపణలు చేశారు. ఎన్నారై పాలసీ కమిటీ సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి నియోజకవర్గంలో 18 మందికి ఈ పాలసీ కింద సహాయం పొందిన వారి కుటుంబ సభ్యులతో కలిసి



ప్రశాంత్ రెడ్డి స్వగ్రామమైన వేల్పూర్ లోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటికి బహిరంగ చర్చకోసం వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే అనుచరులు టిఆర్ఎస్ గుండాలు ఆయనపై దాడి చేసి గాయపరిచారు. దేవేందర్ రెడ్డి పై దాడి 15 లక్షల గల్ఫ్ కుటుంబాల పై దాడి అని కృష్ణరావు అన్నారు. అధికారం కోల్పోవడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని దురుద్దేశంతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని ఈ అబద్ధపు ప్రచారాన్ని దేవేందర్ రెడ్డి తిప్పి కొట్టడంతో సైకో గా మారి దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు. ప్రభుత్వం ఈ దాడి పట్ల కఠినంగా వ్యవహరించి నిందితులను కఠినంగా శిక్షించాలని జువ్వడి కృష్ణారావు కోరారు.

# ఈ నెల 27న హలో వికలాంగు.. చలో జగిత్యాల

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కథలాపూర్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు మారంపల్లి వినోద్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారంపల్లి వినోద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో వికలాంగుల పెన్షన్ 6000కు పెంచుతానన్నారు.. వికలాంగులకు ప్రస్తుతం రూ.4 వేలు ఇస్తున్నారని ఎ.ఐ.సి.సి. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్ని కలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని పేర్కొ న్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల భర్తీ చేయాలిని వికలాంగుల రోస్టర్ సంఖ్యను, 10, లోపు సవరించాలిని ఎస్.ఆర్డి. జి.ఓ. ను తక్షణమే అమలు పరచాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4,శాతం రిజర్వేషన్ కల్పించాలని, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్ లో ఆసరా పెన్షన్లు పెంపు కొరకు వికలాంగుల మహా గర్జన



విజయ వంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల లో సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మీ మ్రరాజ్యం మాట్లా డుతూ వికలాంగులకు ఆహ్వానం తెలుపుతూ జగి త్యాలలో జరుగు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని, ప్రతి గ్రామంలో వికలాంగు లు సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కాశ వత్తుల లక్ష్మీ మ్రరాజం, కంటే రాజ్యం, న్యావనంది కోనయ్య, వెలిచాల వెంకటి, మామిడి పల్లి రంజిత్, బావు నారాయణ, నల్ల రాజ్యం, నోముల రాజరెడ్డి, బొంగు మని వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యం

**జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్**



**కోరుట్ల, ప్రభాతవార్త :** న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడం లక్ష్యం అని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఓ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్ట్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోర్టు హాల్ లో జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ తో కేక్ కట్ చేయించి, న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ న్యాయమూర్తిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ ప్రణయ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థ సమాజానికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవలు మననం చేసుకుంటూ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ప్రాముఖ్యతగల విషయం అని నిర్వాహకులు పేర్కొన్నారు.అంతర్జాతీయంగా న్యాయ పరిరక్షణకు దోహదపడే వ్యక్తులను గౌరవించడం, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా అంకితభావంతో పని చేయడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. లయన్ సభ్యులు కోరుట్ల కోర్టు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# చెత్త రహిత పట్టణంగా తీర్చి దిద్దుదాం



**కోరుట్ల, ప్రభాతవార్త :** చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ప్రజలను కోరారు. గురువారం కోరుట్ల మున్సిపల్ లోని 16 వార్డులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరుచేసి వార్డులోకి వచ్చే చెత్త బండికి ఇవ్వాలని కోరారు. చెత్తను రోడ్లపై మురికి కాల్వలలో వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా తడి పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, బలిజ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా పర్మిషన్లు ఇవ్వాలి

**వరంగల్ ఆర్జెడి మసూద్**

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ పరిధిలో భవన నిర్మాణాలకు నిబంధనలకు అనుగుణంగా పర్మిషన్లు ఇవ్వాలని వరంగల్ ఆర్జెడి మసూద్ అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీ లో గతంలో పనిచేసిన అధికారులపై ఫిర్యాదు అందగా, అట్టి ఫిర్యాదులపై గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనను అతిక్రమిస్తూ పర్మిషన్లు



ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో, ఆయా శాఖలలో గల రికార్డులను పరిశీలించి వివరాలు సేకరించారు. పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, ట్రేడింగ్ లైసెన్సులు ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల వార్త



# పారిశుద్ధ్య పనుల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త, హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించగా, రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల సంబురాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్లో గురువారం ఘనంగా బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా జరిగింది. భారతీయ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా బోనాలు నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో భాగంగా విద్యార్థులు పోతరాజు వేషాలతో, విద్యార్థినిలు దుర్గామాత నవరూపాల ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మీ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ మన హైందవ సనాతన ధర్మ సిద్ధాంతాలను మనం ముందుకు తీసు కెళ్లాలన్నారు. బోనాల పండుగ విశిష్టత పై విద్యార్థుల్లో అవగాహన కల్పించ వలసిన అవసరం నేడు సమాజంలో ఎంతగానో ఉందని, మన సంస్కృతి సాంప్రదాయాలు సైన్స్ తో మేలవితమైనవన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, ఉపాధ్యాయుల బృందం, పోషకులు పాల్గొన్నారు.

# మన్నెగూడెం పల్లగుట్టపైన నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు విరాళం

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలంలోని మన్నె గూడెం గ్రామంలోని పల్లగుట్టపై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న దేవాలయాలకు మన్నెగూడెం గ్రామానికి చెందిన కట్కం రవి అనూష కుమారుని మొదటి పురస్కరించుకొని మన్నెగూడెం దేవాళయాల కమిటీ



సభ్యులకు రూ. 1 లక్ష 7 వందల 15 ఆలయాల నిర్మాణం కోసం విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ కిషన్ గౌడ్, సూర్యా మెడికల్ రమేష్, జమ్మికుంట నగేష్, కట్కం వినయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సురక్షిత ప్రయాణం" అనే కార్యక్రమ చేపట్టారు. అందులో బాగంగా గురువారం జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు న్నుడి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరయు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు

# జగిత్యాల వార్త



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సీనియర్ సిటీజేన్స్ వినతిపత్రం

జగిత్యాల ప్రభాత వార్త:



సీనియర్ సిటీజేన్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సీనియర్ సిటీజేన్స్, వికలాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ జిల్లా ప్రతినిధులు వినతిపత్రం సమర్పిం చారు. గురువారం ధర్మపురిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రికి పుష్పగుచ్చం అందించి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని పునరుద్ధరించాలని, సీనియర్ సిటీజేన్స్ హక్కులకు భంగం కల్గిస్తున్న జీ.ఓ.40 ని రద్దు చేయించాలని, కోటి రూపాయల నిధులు మంజూరు అయిన వృద్ధాశ్రమ నిర్మాణం ను వెంటనే పూర్తి చేయించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాశరావు, ఎం.డి. జాఫర్, మహిళానేతలు బొబ్బటి కరుణ, విజయలక్ష్మి, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు

# 27న వికలాంగుల మహాగర్జన జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండల రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ నేత సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో వికలాంగుల పెన్షన్ 6000 ఆసరా పెన్షన్లు 4000 హామీ ఇచ్చారు ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలిని పేర్కొన్నారు ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల భర్తీ చేయాలిని వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలిని ఎస్ఆర్డి జిఓ ను తక్షణమే అమలు పరచాలని డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలిని క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఆగస్టు 13న హైదరాబాదులో ఆసరా పెన్షన్లు పెంపు కొరకు వికలాంగుల మహా గర్జన విజయవంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల లో లో సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. వికలాంగులకు ఆహ్వానం తెలుపుతూ జగిత్యాలలో జరుగు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ప్రతి గ్రామంలో వికలాంగులు సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య నియోజకవర్గం కోఇంచార్జ్ పోడేటి సునీల్ వికలాంగులు నీలం అరుణ్ నీలం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు



# ఎరువుల దుకాణాల్లో తనిఖీ

బీర్‌పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాస్కర్ తనిఖీ నిర్వహించారని మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ తెలిపారు. మండల కేంద్రంలోని పీ.ఏ.సీ.ఎస్ కార్యాలయంలోని ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించి రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని నిల్వల రిజిస్టర్లను పరిశీలించారు. డీలర్లు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఎరువులతో పాటు పురుగుమందులు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ రెడ్డి , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కట్లకుంట లో భేటీ బచావో బేటి పడావో

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం మేడిపల్లి మండలం కట్లకుంట జిల్లా పరిషత్ పాఠశాల లో ఉన్న పిల్లలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం గురించి మరియు లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించడం జరిగింది ,ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సాగర్ హెడ్ మాస్టర్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి కేంద్ర బృందం శారద, తేజస్ ఫౌండేషన్ ఎన్జీవో మెంబర్ రాధా ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టో సత్తా చాటిన చైతన్య విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంల పట్టణంలోని కృష్ణా నగర్ చైతన్య టెక్నో హై స్కూల్లో ఇటీవల జరిగిన ఎన్ఎస్ఎస్ కాంటెస్టో చైతన్య విదార్థులు విజయ ప్రభంజనం సృష్టించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ టి సచిన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని ఐదుగురు విద్యార్థులు కే మహద్యుత్, బి విశ్వ ప్రద్యుమ్న, టి రోహిత్, ఏ అద్వైత్, జి సుశాంత్ అందుకోవడం హర్షనీయమని సీడ్స్ ఆఫ్ టుమారో అనే ప్రాజెక్టును విజయవంతం చేసిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధిం చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ బిడారి శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జ్ కిరణ్, ఉపాధ్యాయులు తల్లి దండ్రులు పాల్గొన్నారు

# ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం లో జిల్లా పురోహిత సంఘాల వారితో రెండు రోజులపాటు ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ ఆదిశంకరాచార్య వేద ధర్మ పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ హైదరాబాద్ గారు, శ్రీ శార్వాణి శైవాగమ పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఇడమ కంటి జనార్ధన శివాచార్య తెనాలి గారు, పాల్గొని ప్రాచీన వాస్తు అవగాహన సదస్సు విజయవంతం చేశారు. జిల్లా పురోహితులందరూ వారికి గురుపూజోత్సవం చేసి సన్మానించి పంపించడం జరిగింది ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షులు అద్వైత శ్రీ చక్రపీఠం శ్రీ లక్ష్మి నరసింహ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి ఆచార్య విశ్వకర్మ శ్రీ కనపర్తి అనిల్ శాస్త్రి, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ అధ్యక్షుడు సంకోజు వెంకటరమణ, టీవీ సత్యం, వంగల భాస్కరాచారి



# ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



ప్రతి పేదవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష ్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు మెట్‌పల్లి పట్టణంలోని 20 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి గురువారం భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు. ఏ ఒక్క నిరుపేద ఇండ్లు లేకుండా ఉండకూడదు అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు అధికారులు నిఖిల్, శ్రీనివాస్, వార్డు ఇంచార్జి ఎం ఏ ముకీమ్, మక్బూల్, కాంగ్రెస్ నాయకులు నునుగొండ నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అమలుతో ప్రతి ఒక్కరికి న్యాయం

◆ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీ రిజర్వేషన్ల అమలుతో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలో దళితులు, గిరిజనలకు జనాభా ప్రాతిపదిక నా నిర్దేశినట్లుగా బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం లో స్పష్టంగా ఉందన్నారుఇంపీరియల్ డాటా ద్వార రిజర్వేషన్ పొందే వారినీ గుర్తించాలని, సామాజిక వెనకబాటు తనం గురి అవుతున్న వర్గాలను వారీ జనాభాకు అనుగుణగం డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించాలని కోర్టు నిర్దేశించింది అన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అని అనేది కూడా ఒక అంశం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 34 శాతం అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించుతున్నాయని అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రివేషన్లు 23 శాతానికి కుదించింది. డెడికేటెడ్ కమిషన్ వేయకుండా రిజర్వేషన్ కుదించడం పై బీ ఆర్ ఎస్ పార్టీ బాధ్యత వహించాలి. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చే స్థానిక ఎన్నికల్లో డెడికేషన్ కమిషన్ ద్వారా సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారిని గుర్తించి, రిజర్వేషన్లు అమలు చేస్తామని నివేదిక ఇచ్చారు. రిజర్వేషన్ అమలు చేసేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా నిరక్ష ్యం చేసింది అన్నారుసకాలంలో అమలు చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు అన్నారు సామాజిక వేనకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా డెడికేటెడ్ కమిషన్ సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారు 56 శాతం గా పేర్కొనగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభ, శాసన మండలి లో ఆమోదం తెలిపి, గవర్నర్ పరిశీలించి నివేదిక రాష్ట్రపతికి పంపారు అన్నారు మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు అన్నారు ఏ బిల్లు అయిన రాష్ట్రపతి మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది. రిజర్వేషన్లు షెడ్యూల్ లో 9లో చేర్చబడితే చట్టబద్ధత వస్తుంది. రాష్ట్ర శాసన సభ, శాసన మండలి లో బీజేపీ మద్దతు తెలిపి, 9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు. న్యాయ పరమైన సమస్యలు తలెత్తకుండా షెడ్యూల్ 9లో చేర్చాలి ఉండగా, కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత విస్మరించింది అన్నారు. అన్నారు. బలహీన వర్గాల ప్రజలు 42 శాతానికి అదనంగా మరో 16 శాతం పొందే అవకాశం ఉంది అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ పొలాస నందయ్య, చల్గల్ రాజేందర్ దుర్గయ్య, గాజుల రాజేందర్ గంగాధర్ , పిప్పరి అనిత, తదితరులు పాల్గొన్నారు

# విది నిర్వహణలో రక్షణ పరికరాలు ఉపయోగించాలి

◆మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



కార్మికులు విధి నిర్వహణలో వ్యక్తిగత రక్షణ కోసం రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా గురువారం నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. అలాగే పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల గురించి అవగాహన కల్పించడంతోపాటు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ లకు కూడా వీటి గురించి అవగాహన కల్పించి, వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ మోహన్ అందచేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని పేర్కొన్నారు. కార్మికులు ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని, దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి లాభాలు పొందుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్, ట్రాక్టర్‌ను పట్టుకున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్, ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. వర్ష కొండ గ్రామ శివారులో వాగుల నుంచి అక్రమంగా ఇసుక సేకరించి తీసుకు వెళుతున్న టిప్పర్‌ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవంత్ రెడ్డి పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా టిప్పర్ యజమాని అయిన దండ్ల బాజన్న కొత్తూరు గ్రామానికి చెందిన అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే దామరాజు పల్లి గోదావరి నది నుంచి ఇబ్రహీంపట్నం వైపు వస్తున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ రమేష్ పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా మొగిలిపేట గ్రామానికి చెందిన పూజారి సాయిలు ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# తహసీల్దార్ కు సన్మానం

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి తహసీల్దార్‌గా నీత ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సన్మానించారు. ఈకార్యక్రమంలో సరస్వతి శిశుమందిర్ అధ్యక్షుడు బిజ్జారపు మురళి, నాయకులు కోండ్లెపు శ్రీనివాస్, వెగ్యారపు రేవతి, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పిఆర్‌టియు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన పల్లి ఆనందరావు అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ పాటశాలల్లో, వేంపేట్, ఆరపేట్ పాఠశాలలలో గురువారం సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని, హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేలల మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రతిపాదన చేశారని, త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగా ప్రసాద్, బాలకిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిరాల గణేష్ , రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, బండి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నడిగడ్డ రాజు, బిజ్జారపు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేనకు ఇండ్లు నిర్మించాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు నిబంధన మేరకు ఇండ్లను నిర్మించి సకాలంలో పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం మండల పంచాయతీ అధికారి రామకృష్ణరాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మండల పంచాయతీ అధికారి రామకృష్ణరాజు ఇందిరమ్మ ఇంద్ర నిర్మాణాలను గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే బిల్లులు చెల్లించడం జరగదని వివరించారు. వెంట వెంటనే పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలని కోరారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి రవళి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

.బీర్ పూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో తుంగూరు గ్రామంలో హనుమాన్ దేవాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో బుధవారం రోజున గురు పూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ ప్రధాన వక్తగా విచ్చేసి ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ఆకుతోట శ్రీనివాస్ మాట్లాడుతూ మన సంస్కృతిలో గురువుకు విశేష ప్రాధాన్యం ఉన్నది. గురువును సాక్షాత్ భగవత్ స్వరూపంగా మనం భావిస్తాము. యుగయుగాలుగా మన హిందూ సంస్కృతికి ధర్మానికి ప్రతికగ నిలిచిన భగవద్వజాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురువుగా స్వీకరించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగూర్ అర్చకులు మధు కుమార్ ఆచార్యులు, ఆడెపు రమేష్, మల్లేష్, మార్కండేయ, మరియు వివిధ గ్రామాల స్వయంసేవ కార్యకర్తలు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో షెడ్డు నిర్మించి అప్పుల పాలైనం

## అధికారులు స్పందించకుంటే 15 రోజుల్లో షెడ్డుకు తాళం వేస్తాం

## చెక్కు కాలం చెల్లింది డబ్బులు రాలేదు

,,వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో స్మశాన వాటిక వద్ద ప్లాస్టిక్ వ్యర్తల నిర్వహణ కేంద్రాన్ని గ్రామ పంచాయతీ తీర్మాన అనుమతితో సుతరి కార్మికుల పని గుత్త ప్రకారం 2 లక్షల రూపాయలకు మండల కేంద్రానికి చెందిన పొత్తూరి చిన్న రాజాం,వడ్లురి రాజం కలసి ప్లాస్టిక్ వ్యర్తల నిర్వహణ కేంద్రాన్ని నిర్మించడం జరిగింది కానీ మూడు సంవత్సరాలు గడిచిపోయిన ఇంతవరకు ఒక్కరూపాయి కూడా రాలేదని మూడు సంవత్సరాలకు మిత్తితో మరో రెండు లక్షలు అదనంగా అవడం జరిగిన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం గ్రామ పాలక వర్గం ఇస్తానన్న 1లక్ష రూపాయలు కానీ,అప్పటి కలెక్టర్ ఇస్తానన్న లక్ష రూపాయలు కానీ తమకు అందలేదని, ఇదిపోను 69 వేల రూపాయలకు ఎంపిడిఓ ఆఫీస్ నుండి చెక్కు ఇవ్వడం జరిగిందని,మే 2024 లో ఇచ్చినటువంటి చెక్కు మే 2025 సంవత్సరాంలో చెక్కు టైం కూడా అయిపోయిందని బాధితులు అన్నారు, చెక్కు తీసుకోని సంబంధిత బ్యాంక్ కు వెలుతే బ్యాంక్ అధికారులు సైతం బయటకు గెంటి వేశారని పొత్తూరి చిన్న రాజం అన్నారు, తమ వద్ద సంబంధిత షెడ్డు నిర్మాణనికి చెందిన ప్రొసీడింగ్స్, జిపి తీర్మానం, కాలం చెల్లిన చెక్కు తమ వద్ద ఉన్నాయని వడ్లురి రాజం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అప్పటి సర్పంచ్ పాలక వర్గం,ఎంపిడిఓ సంబంధిత అధికారులు కాళ్ళ చెప్పులు అరిగేలా తిరిగిన తమకు తెలియదు అని అన్నారే తప్ప తమకు డబ్బులు ఇప్పించలేదని తమవి ప్రభుత్వాలకు ప్రజలకు ఉచ్చితంగా సేవ చేసే బ్రతుకులు కావని బ్రతుకు దెరువు కోసం ప్రభుత్వా పనులు చేస్తే బ్యాంక్ ఖాతాలో డబ్బులు లేని చెక్కు ఇవ్వడంతో చెక్కు తీసుకోని బ్యాంక్ కు వెళితే ఖాతాలో డబ్బులు లేవని గెంటేశారని ఆవేదనతో వివరించారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు, ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శి,అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు సహాయం చేయాలనీ బాధితులు పొత్తూరి చిన్న రాజం, వడ్లురి రాజం కోరుతున్నారు లేని ఏడలా 15 రోజుల్లోగా తాము నిర్మించిన ప్లాస్టిక్ వ్యర్తాల నిర్వహణ కేంద్రానికి తాళం వేస్తామని అన్నారు తెచ్చిన డబ్బులకు మిత్తిలు కట్టలేక తమ కుటుంబలు రోడ్డున పడ్డాయాని అన్నారు



## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘం కార్యాలయంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఆత్మకూరి చంటి యాదవ్,యాదవ సంఘం మండల అధ్యక్షునిగా బండి దేవేందర్ యాదవ్,ఉపాధ్యక్షులుగా.మెడ కొక్కుల చరణ్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా మందాటి తిరుపతి యాదవ్,కోశాధికారిగా మోతే మహేష్ యాదవ్,కార్యదర్శిగా చెన్నవేని తిరుపతి యాదవ్,సహాయ కార్యదర్శులుగా మేఖల రమేష్,అన్నవేని రాజు,సంస్కృతిక కార్యదర్శిగా బొల్ల వేణి ఎల్లం,ప్రచార కార్యదర్శులుగా జక్కుల కొమురయ్య, సింగర వేణి లచ్చయ్య,ముఖ్య సలహాదారులుగా గోట్ల ఐలయ్య,దొంతుల ఆంజనేయులు,అరకుటి మహేష్,కొత్తపల్లి శ్రీనివాస్,బీనవేని మల్లేశం,కార్యవర్గ సభ్యులుగాఉడతల కుంటయ్య,దొంతుల చంద్రం,దోరగొల్ల రాజేశం,శ్యాగ దేవయ్య,జగ్గాని రాజేశం,మల్లారపు తిరుపతి లు ఏకగ్రీవంగా నియామకమయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్ లు మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి,అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని



పేర్కొన్నారు.యాదవులందరూ ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అనంతరం తేదీ 207 2025 ఆదివారం రోజున నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని మండల యాదవ కురుమ సోదరులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం మండల యాదవ సంఘం నూతన కమిటీని పాపయ్య పల్లె గ్రామ మాజీ సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కేటీఆర్ సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన జర్నలిస్ట్ ప్రసాద్ కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. వీరి వెంట పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి , నాయకులు చిట్టి నర్సింగరావు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ అరుణ , శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ సిరిసిల్ల సమావేశనికి వెళ్లిన శ్రీరాం నాయక్

వీర్నపల్లి ప్రభాత వార్త:




వీర్నపల్లి మండలానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ సమావేశంలో స్థానిక సంస్థ ఎలక్షన్ గురించి దిశా నిర్దేశం చేసిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలందరికీ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గూగులోతు శ్రీరాం నాయక్, మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండి చాంద్ పాషా,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలి

రామన్నపేట, జూలై 17 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు సందర్శించి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్య పెంచాలని, అధ్యాపకులకు, విద్యార్థులకు ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జార్జ్ ప్రిన్సిపాల్ ప్రసూనాదేవి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలని ధర్నా

భువనగిరి రూరల్ జూలై 17 ప్రభాతవార్త

:తెలంగాణలో విద్యార్థులు ప్రభుత్వ బడిబాట పట్టాలంటే ఉచిత బస్సులను కేటాయించాలని పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో గురువారం బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్, రాజ్యాధికార సాధన జెఏసి, ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలకు దూర ప్రాంతాలలో నివాసం ఉన్నవారే అని 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులను తీసువెళ్లాలని అన్నారు. దీని ద్వారా చదువుపై మరింత శ్రద్ధ పెట్టడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ విషయంపై ఆర్ ఎం, కలెక్టర్లకు ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే అధికారులు పట్టించుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నల్ల నరేందర్ మహారాజ్, బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్, రాజ్యాధికార సాధన జెఏసి నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్, శ్రీకాంత్, అశోక్, నరేందర్, నరేష్, సంజీవ, నగేష్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని బంజేరు గ్రావంలో గురువారం రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారు కన్నం సలవ్వకు 12500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఇవ్వడం జరిగింది ఇట్టి కా ర్యక్రమంలో ఎ ఎం సి డైరెక్టర్ పర్లపల్లి దేవయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు తుడుం రవీందర్, మండల యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, నాయకులు తుడుం జలందర్, గుగులోతు రవి, కన్నం దేవరాజు తదితరులు ఉన్నారు

## సాగు నీటి కోసం రైతుల ధర్నా

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మధ్య మానేరు కుడి కాల్వ నుండి సాగు నీరు విడుదల చేయాలనీ గురువారం రైతులు రోడెక్కారు.మండలంలోని పొత్తూరు బ్రిడ్జిపై రైతులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు రైతులకు మద్దతుగా నిలిచారు.మండల వ్యాప్తంగా రైతులు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని,దుక్కి దున్ని పొలాలు సిద్ధం చేసి పెట్టారని తెలిపారు.మధ్యమానేరు కుడి కాలువ మరియు వాగు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను కాపాడాలని కోరారు.ప్రభుత్వం కాళేశ్వరం నీటిని అందజేసే అవకాశం ఉన్న కుట్రపూరితంగా వ్యవహారిస్తుందని అన్నారు. ఈ విషయంపై మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు రెండు రోజులలోగా నీటిని అందజేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోపొత్తూరు,కంది కట్కూర్,వల్లంపట్ల,ఓబులాపూర్,నర్సక్కపేట, రంగంపేట,వంతడుపుల, గాలిపల్లి,జవారిపేట,తాళ్లపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

`గంభీరావుపేట, ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమాకాంత్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలన్నారు. సోషల్ మీడియాపై పోలీస్ నిఘా ఎప్పటికప్పుడు ఉంటుందని జాగ్రత్త వహించాలన్నారు. సీసీ కెమెరాల అవశ్యకతను వివరించి ప్రజలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పర్శురాములు, బాల శ్రీనివాస్, సాయిరాం కృష్ణ, మల్లేష్ లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు

❖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

❖ వేములవాడలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త





రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. నేడు వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయడంలో కృషిచేసిన అధికారులకు ప్రభుత్వ విప్ అభినందనలు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు. పెట్రోల్ బంక్, ఆర్టీసి కు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, ఆదానీ , అంబానీ లకు పోటీగా మన మహిళలు వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40!! డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ అర్బన్ మండలంలో 353, రూరల్ మండలంలో 174 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, వీటి ద్వారా దాదాపు 3,000 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు అదనంగా 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ ఆర్.రాజు, డిఎం సివిల్ సప్లై రజిత తాసిల్దార్లు , లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

◆గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

◆జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చందుర్తి, జూలై 17 ప్రభాతవార్త



ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు, చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్.. వాటిని నియంత్రించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపుల గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, రహదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలన్నారు, రోడ్లపై నీళ్లు నిలవకుండా చర్యలు తీసుకోవాలనిసూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటనతో మిగతా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# రూ.48లక్షలతో 26 మీటర్ల నూతన బ్రిడ్జీ నిర్మాణం పనులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త



ఎల్ఆర్ఎస్ నిధుల నుంచి రూ.48లక్షలతో గోదావరిఖని శివాజీనగర్ వెజిటేబుల్ మార్కెట్ దగ్గర 26 మీటర్ల నూతన బ్రిడ్జీ నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గత 50 సంవత్సరాల నుండి జరగని రామగుండం అభివృద్ధి సంవత్సరంన్నర కాలంలో పూర్తిస్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేద కుటుంబాలకు, బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, ప్రతి ఒక్కరు కూడా రామగుండం నియోజకవర్గం జరిగే అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# విద్యార్థుల హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా పక్కాగా నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



విద్యార్థుల హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పని తీరుపై అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. భవిత కేంద్రాల అభివృద్ధి, టీచర్స్, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ విధానంలో హాజరు నమోదు, సుల్తానాబాద్ మండలంలో పైలట్‌గా చేపట్టిన మిడ్ డే మిల్స్ యాప్ తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను మనం తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రిక్గ్నిషన్ సిస్టం) ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో 68 శాతం వరకే విద్యార్థుల హాజరు ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెగ్యులర్‌గా పాఠశాలలకు పిల్లలు వచ్చేలా ప్రోత్సహించాలని, గైర్హాజరైన విద్యార్థులను ఫాలో అప్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో గోరింటాకు సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గురువారం ఆషాడ మాసపు గోరింటాకు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న గోరింటాకు మొక్కల నుండి గోరింటాకు సేకరించి విద్యార్థినిలు దాన్ని మెత్తగా రుబ్బి చేతులకు అలంకరించుకున్నారు. ఈ సంబరాలు ఎన్ఎస్ఎస్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చంద్రయ్య మాట్లాడుతూ అనాదిగా అన్ని మతాలవారు గోరింటాకును ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నట్లు తెలిపారు. గోరింటాకు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. హెల్త్ క్లబ్ కో ఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ గోరింటాకు వర్షాకాలంలో సంభవించే అనేక బ్యాక్టీరియా ఫంగల్ వల్ల కలిగే చర్మవ్యాధుల నుండి ఉపశమనాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. చుండ్రు నివారణకు, జుట్టు పెరుగుదలకు, బాల నెరుపు నివారించడానికి ఉపయోగపడు తుందన్నారు. గోరింటాకు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని వెల్లడించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం గోరింటాకును చేతులకు అలంకరించుకొని మురిసి పోయారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎన్ సంగీతారాణి, డి సుజాత ,వాసవి, వరప్రసాద్, జమున, జోత్స్న, సునీత, వీణ, రశ్మిత, ఇర్ఫానా, యాస్మిన్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.






# విపత్తును ఎదుర్కోవడంలో ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షి ంచేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్సిసి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. గురువారం ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్సీసీ వాలంటీర్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షిచాలని అన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చుని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జాన్సన్ గ్లోబల్‌లో విజయవంతంగా మాక్ ఎన్నికలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని జాన్సన్ గ్లోబల్ స్కూల్‌లో విద్యార్థి మాక్ ఎన్నికలు గురువారం నిర్వహ్నిచారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, ర్నారెడ్డి ,సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్‌రెడ్డి లు ప్రారంబ్నిచారు. విద్యార్థి ఎన్నికలలో పాల్గోని వారు ఓటు హక్కుని వినియోగించుకున్నారు. వివిధ విబాగల్లో స్కూల్ హెడ్ బాయ్, వైస్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ వైస్ హెడ్ గర్ల్, గేమ్స్ కెప్టెన్, ,సాంస్కృతిక కెప్టెన్, గంగా యమునా, కృష్ణ, గోదావరి సమూహంకి చెంధిన కెప్టెన్, వైస్ కెప్టెన్ లని ఎన్నుకోవడానికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎన్నికలలో ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ సంద్నర్భగా డైరెక్టర్ హరికృష్ణ మట్లాడుతు ఇలాంటి ఎన్నికలు విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహనని, పోటీ తత్వాన్నీ పెంపోధించుకోని నాయకత్వ లక్షణాలను అలవరుచుకుంటారని తెలియ చేసారు. అనంతరం పోటిల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోథ్సాహం అంధించిన విద్యార్థుల తల్లి తండ్రులకి శుభకాంక్షలు తెలిపారు.

## ఆగస్టు 1న, జిల్లా కేంద్రంలో యుఎస్పీసీ ధర్నా

### డి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమోళి

మానకొండూర్, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నామని డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమోళి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మానకొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులను ధర్నాకు సమాయత్త పరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమోళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన అవకతవకలను సవరించాలని, జీవో 25 ను సవరించి ప్రతి పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, పదోన్నతులు బదిలీల షెడ్యూలు ను తక్షణమే విడుదల చేసి జిహెచ్ఎం, ఎస్ ఏ, టీఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి శంకర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ భుజం చందర్, ఎం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ మునీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్ విద్యార్థులకు ఓపెన్ చెస్ టోర్నమెంట్లో పతకాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



చెస్ విశ్వక్రీడని, ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థులకు మూడవ ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో అత్యధిక పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు ఉన్నదని, ప్రత్యేకంగా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని తెలిపారు. విద్యార్థులకు అత్యంత కీలకమైన జ్ఞాపకశక్తితో పాటు సృజనాత్మకత పెరుగుతుందని చెప్పారు. ఈ క్రీడా ద్వారా సమాజంలో సమూహాలను ఏర్పాటు చేయవచ్చని, సత్సంబాలను సైతం పెంపొందించవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన కోచ్‌లతో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింఎబడినటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా శివారులోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో నిర్వహింపబడిన మూడవ ఆలిండియా ఓపెన్ చేస్ టోర్నమెంట్లలో పాఠశాలకు చెందినటువంటి అయాన్ 5వ తరగతి, ప్రణవ్ ఆదిత్య 9వ తరగతి, ఆర్ శివనామ శ్రగ్న 6వ తరగతి, డి.శ్రీతన్3వ తరగతి, ఎండి షయాన్ ఖాన్ 9వ తరగతి, విహాన్ నాయక్5వ తరగతి, రుద్రాన్స్ 5న తరగతి, ఎస్ రావిక్ 6వ తరగతి, సహ్నాయా3 వి తరగతి కాంస్య పతకాలను కైవసం చేసుకోవడంతో పాటు రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేసిన పనుల ఫలితమే సిట్ నోటీసులు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పనుల ఫలితంగానే, గురువారం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుండి నోటీసులు అందుకోవాల్సి వచ్చిందనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో తనతోపాటు కుటుంబ సభ్యుల, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేసిన వ్యక్తి కేసీఆర్ అని విమర్శించారు. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి ఎంతో మంది జీవితాలను నాశనం చేసిన దుర్మార్గ కుటుంబం కేసీఆర్ దే అని ఆవేదన వ్యక్తం చేశారు. సిట్ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తా, నాకు తెలిసిన, నా దగ్గరున్న సమాచారాన్ని పోలీసులకు అందజేస్తాను అని ఆ ప్రకటనలో వెల్లడించారు.

## అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా బోనాల జాతర

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికీ మొదటగా గుర్తుకు వచ్చేది బోనాలనీ ,బోనాలు తెలంగాణ రాష్ట్ర పండుగగా పరిగణించడం జరిగినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం నరగంలోనీ భగత్ నగర్‌లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి బోనాల జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లా డారు. జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేకత ఉందన్నారు. బోనాల పండుగ మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తున్నదని ఈ పండగ ద్వారా సమాజంలో నెలకొన్నటువంటి పలు రుగ్మతలు, దుష్ట శక్తులు తొలగిపోతాయని, సమాజం చాలా అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల సంప్రదాయం తరతరాల నుండి వస్తున్నదని నేటికీ తరగని ఉత్సాహంతో బోనాల వైభవం రెట్టింపు అవుతున్నదని వారు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ బోనాల పండుగను చాలా వైభవంగా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా భగత్ నగర్ చౌరస్తా నుండి పాఠశాల వరకు అల్ఫోర్స్ బోనాల జాతర పేరుతో ఊరేగింపును చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవంపల్లి గురుకుల విద్యార్థులను అభినందించిన మంత్రి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదీప్, శ్రీరామ్ ఐఐటీలో ఇటీవల సీటు సాధించారు. గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం విద్యార్థులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకులాలలో చదువుతూ ప్రదీప్( పాట్నాలో), శ్రీరాం వారణాసిలో సీటు సాధించడం గొప్ప విషయమని, విద్యార్థుల పట్టుదలకు కృషిచేసిన కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను, ఐఐటి పరీక్ష ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులను పూల మాల శాలువాతో మంత్రి సన్మానం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో చదివే ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు, మంచిని విద్యను అందిస్తుందని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం, ఉపాధ్యాయులకు శివప్రసాద్, వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన మడిపల్లి సయ్యద్ ఉమర్ షావలి దర్గా


జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి దర్గా నందు 15 వ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నిర్వహించడానికి దర్గాను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా మడిపల్లి దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ మాట్లాడుతూ... గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలని నుంచి గంధం రావడం జరుగుతుందని, నాగపూర్ దర్గా నుంచి చాదర్లు సయ్యద్ నయీం బాబా, సయ్యద్ షమీమ్ బాబా ల ఆధ్వర్యంలో రావడం జరుగుతుందని, దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ ఇంటి వద్ద నుంచి దర్గా కు గంధం ఊరేగింపుతో దర్గాకు 7 గంటల వరకు రావడం జరుగుతుందని అన్నారు. 7 గంటలకు హజ్రత్ సయ్యద్ ఉమర్ షా వలి సమాధికి గంధం ఎక్కించడం జరుగుతుందని, గంధం అనంతరం వచ్చిన భక్తులకు బోజన సదుపాయం కల్పిస్తున్నారు. 19వ తేదిన ఉర్సు ఉత్సవాలు, 20వ తేదిన దీపారాధన జరుగునని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమంను విజయవంతం చేయాలని దర్గా కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇంతియాజ్, మస్జిద్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, మస్జిద్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రజాక్, మస్జిద్ సెక్రటరీ మహమ్మద్ మహమూద్, మస్జిద్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్, మస్జిద్ కోశాధికారి మహమ్మద్ రెహమాన్, మస్జిద్ జనరల్ సెక్రటరి మహమ్మద్ సాధిక్ ల ఆధ్వర్యంలో జరుగుతుందని మడిపల్లి దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ తెలియజేశారు.

## వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ కమిటి సమావేశం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ, డిసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సమయపాలన పాటించాలని, ఉదయం 9 నుండి 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్య మహిళ, శుక్రవారం సభలను నిర్వహించి మహిళలందరికి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. ఆస్పత్రులలో గర్భిణీ స్త్రీలకు అన్ని సౌకర్యాలు కల్పించామని, అన్ని రకాల ప్రసవాలకు సంబందించిన సేవలు అందుతాయని, వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీపీఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ రాజేంద్ర, డిఐవో డాక్టర్ పాజిడా, సీవో ఎన్సీడీ డాక్టర్ విప్లవ శ్రీ పీనో, ఎంపీహెచ్ డాక్టర్ సనా జవేరియా, పీవోఎన్ హెచ్ఎం స్వామి, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ మధుకర్, డాక్టర్ శ్రావణ్ కుమార్, పల్లె దవాఖాన వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి విజ్ఞప్తి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన హుజురాబాద్ పట్టణంలోని బాలికోన్నత పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉందని, పాఠశాల నిర్వహణ కోసం నూతన భవనాన్ని నిర్మించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయిని బొరగాల తిరుమల, ఉపాధ్యాయిలు పల్కల ఈశ్వర్ రెడ్డి, ఆసియా లు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. గురువారం హుజురా బాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన బాలికోన్నత పాఠాశాల ప్రధానో పాధ్యాయురాలు తిరుమల తన సిబ్బందితో మంత్రిని కలిసి హుజురాబాద్ పట్టణంలో 75 ఏళ్ల క్రితం ఏర్పాటైన బాలికల పాఠశాల నిర్వాహణ కోసం యాభై ఏళ్ళ క్రితం నిర్మించిన గదులు పూర్తిగా శిథిలావస్థలో ఉండి, వర్షాకాలంలో, ఎండాకాలంలో విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ప్రస్తుత పాఠశాలలో బాలికలతో పాటు బాలురు కూడా చదువుకుంటున్నారని, అందువల్ల పాఠశాల కోసం తక్షణం ఆరు నూతన గదులను నిర్మించవలసిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. వీరు చేసిన విజ్ఞాపనకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

## సాధారణ ప్రసవాలను పెంచాలి


-- జిల్లా అదనపు కలెక్టర్, డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్, డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్, డాక్టర్ అశ్విని తానాజీ వాకడే గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని వార్డులను సందర్శించారు. రోగులను కలిసి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ, శుక్రవారం సభల ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఉన్నత పాఠశాలను సందర్శించి 9వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్, గణితం పై పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందడం లేదని తెలుసుకొని హెచ్ఎంను వివరణ అడిగి, మందలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మధుకర్, ఎంపీడీవో సునీత, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపీవో సతీష్, ఏపీవో చంద్రశేఖర్, టీపీఏ రాజేందర్, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి జయేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## అభివృద్ధి పనులకు..... కేంద్ర మంత్రిని కలిసిన మండల బిజెపి నేత...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి మండల సీనియర్ నేత ఉడుత కుమార్ తమ గ్రామ నేతలతో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి సమక్షంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను హుజురాబాద్ పట్టణంలో సైకిళ్ల పంపిణి కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పలు గ్రామాభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు కుమార్ తెలిపారు. ఆయన వెంట బూత్ అధ్యక్షుడు దాచారపు ఓదెలు, నేతలు కారుపాకల శ్రీకాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్, జూలై 17, ప్రభాతవార్త,



వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రముత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ నర్సింగరావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో గురువారం సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి నర్సింగ్ రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం వర్షపు నీరు ద్వారా దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని తద్వారా చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చని వర్షపు నీరు నిలువకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ గోశిక వరలక్ష్మి మ్మ, ఆశ వర్కర్లు చౌగోని ధనలక్ష్మి మ్మ, అంతటి పద్మావతి, పొడిచేటి సునీత, శైలజ, చెరుకు జానకి ఉపాధ్యాయులు కొంక ఆంథోనీ, ఎం.ఏ. గఫూర్, పంతంగి విఠల్, బి.నీరజ ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో విపరీతంగా పెరిగిన రాజకీయ జోక్యం

◆ సింగరేణి గుర్తింపు సంఘం

## ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ గనిలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులకు కొంతమంది జనరల్ మేనేజర్‌లు చపరాసులుగా వ్యవహారిస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సింగరేణికి 36 వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలపై, సంక్షేమంపై సి అండ్ ఎండి, ్డైరెక్టర్ పా స్థాయి సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల సమస్యలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు ఎఐటియుసి పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జ్యూలై 9న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు ఆరెల్లి పోషం, మాదన మహేష్, ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, సయ్యద్ సోహేల్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, పెద్దెల్లి శంకర్, భక్తి శ్రీనివాస్, ఎల్.రమేశ్, వెంకటేశ్వర్లు, ఏవిఎస్ ప్రకాష్, బుడిమె సమ్మయ్య, పడాల కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, గంగారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసులను లీగల్‌గా ఎదుర్కొంటాం

## రామగుండం సైబర్ క్రైమ్ స్టేషన్‌లో నల్లబాలును పరామర్శించిన వ్యాల హరీష్ రెడ్డి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

నల్లబాలుకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తాం.. ఈ కేసులను లీగల్‌గా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి అన్నారు. రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న నల్లబాలును ఆయన గురువారం పరామర్శించి, కేసుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు నమోదు చేయడం సరైంది కాదని విమర్శించారు. రాజకీయ కక్షపూరిత కారణాలతో పెట్టిన ఈ కేసులు కోర్టులో నిలబడవని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ఇలాంటి కేసులు నమోదు చేయకూడదని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులను ఉపయోగిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు అక్రమంగా కేసులు పెడుతోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఇప్పటికే ఏర్పాటు చేయబడిందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలు,



సోషల్ మీడియా కార్యకర్తలు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి, రాజకీయ కక్షతో కేసులు పెడుతూ వేధింపులకు పాల్పడుతోందని వ్యాఖ్యానించారు.

## సింగరేణి సెక్టార్ 2లో అదనపు తరగతి గదుల ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణి సేవా భవన్‌లో సింగరేణి సెక్టార్ 2 ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఆధునీ కరించిన అదనపు తరగతి గదులను ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్య క్షురాలు అనిత లలిత్‌కుమార్ గురువారం ప్రారంభించారు. పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని అదనపు తరగతి గదుల కొరకు స్కూల్ పక్కన ఉన్న సేవా భవన్‌లో కొన్ని మార్పులు చేసి ఆధుకరించి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, హెడ్ మాస్టర్ సంతోష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, సేవా జాయింట్ సెక్రటరీ భీనా సింగ్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పులకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త



టిబిజికెఎస్ బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి కొప్పులను మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చెర్మన్ కోలేటి దామోదర్ సన్మానించారు. యూనియన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు.

## సింగరేణి ఆర్జీ I ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఓసిపి 5 డంప్‌పై వన మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి మొక్క నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వంకు సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. రామగుండం ప్రాంతాన్ని టూరిజం ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీలో 55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూతపడిన మేడిపల్లి సింగరేణి ప్రాజెక్టుపై 3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# పెద్దపల్లి వార్త

## అధిక ఫీజుల దోపిడీకి తెగబడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి, ప్రభాతవార్త



జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అధిక ఫీజుల దోపిడీకి తెగబడుతున్నాయని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఆరోపించారు. అంతేగాకుండా బుక్స్, యూనిఫారంలు, అడ్మిషన్ల పేరుతో అడ్డమైన ఫీజులు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. దీన్ని అరికట్టడంలో జిల్లా విద్యాధికారి, జిల్లా స్థాయి అధికారులు విఫలం అయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్య వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం ఉచితంగా విద్య హక్కు చట్టం ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల జిపిఎఫ్ డబ్బులు జమా చేసే వరకు వడ్డీ చెల్లించాలి

- టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్
- పెద్దపల్లి మండలంలో టిపియుఎస్ సభ్యత్వ నమోదు

పెద్దపల్లి, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల జిపిఎఫ్ డబ్బులు వారి ఖాతాల్లో జమా చేసే వరకు ఆ డబ్బులకు వడ్డీ చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. టిపియుఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వాన్ని నమోదులు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండిరగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, వెంటనే నగదు రహిత హెల్త్ కార్డులు జారీ చేయాలని అన్నారు. పెండిరగ్‌లో ఉన్న ఐదు డిఎలను విడుదల చేస్తూ పిఆర్‌సి రిపోర్టును త్వరితగతిన తెప్పించుకొని పిఆర్ఎస్‌ని వెంటనే అమలు చేస్తూ ఏరియర్స్‌తో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సతీష్ బాబు, జిల్లా కార్యదర్శి ఐలయ్య, మండల శాఖ అధ్యక్షుడు బాలసంకుల అనిల్ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ తదితరులున్నారు.

## 21 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబిసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఈ నెల 21 లోపు ్నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబిసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులన ఈనెల 21 లోపు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 22 లోపు సమర్పించాలని తెలిపారు. నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్. ప్రభాతవార్త .జూలై 17
గురువారం నాడు నకిరేకల్ మండలంలోని చందుపట్ల, మార్రూర్, మంగళపల్లి, నర్సింహపురం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన త్వరత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతాం..గడిసిన 10 సంవత్సరాలో పేద వారికి ఇండ్లు ఇవ్వలేదు..ప్రజా ప్రభుత్వం ఎర్పడిన తర్వాత నకిరేకల్ నియోజకవర్గ కి 3500 ఇండ్లలను మంజూరు చేశారు..మేము శంకుస్థాపన చేస్తున్న కార్యక్రమంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు..విడుతాల వారిగా ప్రతి పేదవారికి ఇండ్లు కేటాయిస్తాం..తెలంగాణ ప్రజా పాలన వచ్చిన తర్వాత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నాం..అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం..గడిచిన ప్రభుత్వంలో 8 లక్షల కోట్లు అప్పు చేశారు..జగదీష్ రెడ్డి కి మైండ్ బ్లాక్ అయింది.. కుంగిపోయన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడడం లేదు.. చేపల పులుసు తిన్ని జాల దోపిడీ చేసింది మీరే కాదా..తెలంగాణ ను మీరు దోసుకున్నారు.. ఈ జిల్లాలో నువ్వు కట్టిన ప్రాజెక్టు లు ఎన్ని., బ్రిడ్జి కాలువలు తవ్వింది కాంగ్రెస్ పార్టీ నే.. వరద నీరు వస్తే అది కాళేశ్వరం నీరు అంటావు.. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్ కి రా., ఈ జిల్లాలో సాగు నీరు ఎన్ని ఎకరాలకు అందించావో..



శిలితిది, డిండి, శివనాగూడెం, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, అయిటిపాముల లిఫ్ట్ ను పూర్తి చేశావా.. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో నాగర్జున సాగర్, శ్రీశైలం.,మూసి ప్రాజెక్టు నిర్మాణం చేశాం. 3 ఎకరాల భూమి ఇవ్వలేదు ,డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు , విద్య. వైద్య ను నాశనం చేశారు.. 3 సార్లు గెలిచినది తక్కువ మైజారిటి తోనే జగదీష్ రెడ్డి.. భార్య భర్త ల ఫోన్ లు కూడ రహస్యంగా విన్నది బిఆర్ఎస్ పార్టీ.. ఇంట్లో గెలవని అమ్మ రచ్చగెలిచినట్టు ఉంది నీ పద్దతి..ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల .మాధవరెడ్డి నకిరేకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు పాదం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల రాఘవరెడ్డి మాజీ ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే పేదోడి సొంతింటి కల సాధ్యం

ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన





**కట్టంగూర్, జూలై 17, ప్రభాతవార్త,** మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల..కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, ఎరసానిగూడెం, పామనగుండ్ల, ఇస్మాయిల్ పల్లి, పిట్టంపల్లి, భాస్కరభావి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం కి 3500 ఇండ్లలను మంజూరు చేశారని, తెలంగాణలో ప్రతి పేద వారికి ఇండ్లలను ఇస్తున్నామని తెలిపారు. గడిసిన 10 సంవత్సరాలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్లను ఇవ్వలేదని, నకిరేకల్ నియోజకవర్గంలో మరోక 3500 ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద వారి సంక్షేమ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు సన్న బియ్యం, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నామని, 500 ఉచితంగా గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చినామని, తెలంగాణ ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకర బోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, తేలు సత్తయ్య మాజీ ఎంపీటీసీలు గట్టిగార్ల సత్తయ్య, చింత వెంకటనర్సు, అయితగోని నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణ గౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాడ లేని వరుణుడు

వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతన్నలు...!!

**ప్రభాత వార్త కేతేపల్లి జూలై 17**
నల్గొండ జిల్లా కేతేపల్లి మండల పరిధి లోని వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సన్న దనం చేశారు, అందులో భాగంగా జూన్ నెలలో వేరు శనగ, కంది, ఉల్లి, వరి నారులు, కూరగాయల మొక్కలు,కొర్ర సజ్జా పత్తి ఆముదాల సాగు చేశారు,



సాగుచేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడక పోవడంతో వేసిన పంటలు వాడిపోవడంతో రైతులు నష్టపోతున్నారు, ఎండలు కూడా పెరగడంతో మొలిచిన మొలకలు, పత్తి గింజలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు, ఒక ఎకరానికి 10000 నుండి 20వేల రూపాయలు వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టమని రైతులు వాపోతున్నారు ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలు ఎండి పోతాయని, కావున వ్యవసాయ అధికారులు పొలాలను పత్తి గింజలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరుచున్నారు,

# గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

**చిట్యాల, జులై 17, ప్రభాతవార్త** పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గురువారం గోరింటాకు ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలియ జేస్తూ ఆషాఢ మాసంలో మాసం లో గోరింటాకు పెట్టుకోవడం



వల్ల వర్షాకాలంలో వచ్చే అనారోగ్యాలు గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని, దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటు వంటి వేడిని, అనారోగ్య సమస్యలను మరియు రక్తప్రసరణ వంటి వాటిని గోరింటాకు ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కవి గాయకుడు గసికంటి కుమార్ ను సన్మానించిన ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోనిరాగంపేట గ్రామానికి చెందిన కవి గాయకులు జానపద కళాకారుడుగసికంటి కుమార్ ఎన్నో పాటలు పాడుతూ రాస్తూ రాణిస్తున్నారు. అద్భుతంగా పాటలు పాడుతుండడంతో పలువురు ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు కుమార్ ఇటీవల తాను దేవత మూర్తి మావురాల ఎల్లమ్మ బోనాలపై పాటలు పాడుతూ ప్రముఖ సింగర్ మంగ్లీ చేత అద్భుతంగా పాడించి వీడియో చేశారు. మంగ్లీతో పాటు గసికంటి కుమార్ అద్భుతంగా పాడి ఆమెతోపాటు నృత్యం చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కొండగట్టు చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గసికంటి కుమారును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సింగర్ గా రచయితగా గసికంటి కుమార్ అద్భుతంగా రానించడం చొప్పదండితోపాటు జిల్లాకు గర్వకారణం అన్నారు. కళా రంగంలో ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మావురాల ఎల్లమ్మ బోనాలపై అతను పాడిన పాట ప్రస్తుతం వైరల్ గా మారుతుంది అన్నారు. ప్రముఖ సినీ గాయని మంగ్లీతో పాడి నృత్యం చేసిన మావురాల ఎల్లమ్మ బోనాల ఈ వీడియో సాంగ్ ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉందన్నారు. భవిష్యత్తులో కుమారు మరిన్ని అద్భుతమైన ఎన్నో పాటలు రాణిస్తూ పాడి గొప్పగా పేరు సాధించాలని ఆకాంక్షించారు. సినీ రంగంలో అడుగుపెట్టి సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొత్తూరి మహేష్ ,ముద్దం తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి,పెరుమండ్ల గంగయ్య, వొళ్ల కృష్ణ హరి, మునిగాల సుధాకర్, ముద్దసాని గంగన్న, రవీందర్, చందు, అనిల్, జనార్దన్, పాషా , కొట్టె అశోక్,చీకట్ల కుమారస్వామి, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్ రెడ్డి, బుస భీమన్న, మామిడి శ్రావణ్, ఈర్ల కుమార్, పరుశరామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సింగసాని ఓదేలు, దీకొండ రాజు, మా ఊరం రాములు, పొగాకుల లచ్చన్న, అయితరవేణి మల్లేష్, రమణ సాయి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

పోలీసుల అదుపులో 7 గురు, రూ. 3వేల 670 స్వాదీనం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3వేల 670నగదు, 7 మొబైల్ ఫోన్స్, 7 బైక్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# గాజా విద్యాభివృద్ధికి తోడ్పాటు

చిట్యాల, జూలై 17, ప్రభాతవార్త
హైదరాబాద్‌కు చెందిన గాజా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గ్రామీణ విద్య అభివృద్ధికి తన వంతు పాత్రను నిర్వర్తిస్తోంది. చిట్యాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన డెస్క్ బెంచీలు, స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్స్‌లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. చిట్యాల జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కోణం శ్రీనివాస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు ఎ. పద్మజ, కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, బాదం భిక్షపతి, సైదులు, మంజుల, శంకర్, సాదిక్‌లతో పాటు గాజా సంస్థ ప్రతినిధులు ఎన్. సాంబమూర్తి, జి. అప్పలకొండ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలి

**- మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలోని డిఆర్‌డిఏ, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను ఏ మాత్రం పట్టించుకోలేదని, చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కాంగ్రెస్‌ప్రభుత్వం విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్‌ను సన్మానించిన జిల్లా బిసి సంఘం నేతలు

వేములవాడ, ప్రభాతవార్త



వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సంఘం నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో కృషి చేసినందుకు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌కు బిసి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మకమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కోరారు.

## ఎరువులు,విత్తనాలు విక్రయించాలిస్టాక్, సేల్స్ రిజిస్టర్‌లను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చందుర్తి, జూలై 17: ప్రభాతవార్త

నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.చందుర్తి మండలంలో చందుర్తి, సనుగుల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మర్రిగడ్డ గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిల్వలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు, కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి అనూష వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రమ్య, శిరీష, యోగేశ్వర్ సహకార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో మేదో వికాస కార్యక్రమం

చందుర్తి జులై 17 ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 4 వ అంగన్వాడి కేంద్రంలో గురువారం పిల్లల యొక్క మేదో వికాస అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రంగుల పరిచయాలు కార్యక్రమాన్ని చేశారు, ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

## కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో గల కొండ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 50,000/(యాభై వేలు )రూపాయలు అందించిన జూలపల్లి మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నర్సింహా యాదవ్ ని శాలువా తో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నర్సింహా యాదవ్ మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో భాగం పంచుకోవడం ఆనందంగా ఉందని, మండలంలో జరిగే ధార్మిక కార్యక్రమాలకి తన వంతు సాయం అందిస్తానని,మండల ప్రజలంతా పాడిపంటలతో,సుఖ సంతోషలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లోక రవీందర్ రెడ్డి,కొమ్మ పోచాలు, సిరికొండ కొమురయ్య, బండి స్వామి,మెండే రాజయ్య,కామల్ల లచ్చయ్య,బీదురు శ్రీనివాస్,దారవేణి పోషాలు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు రామక్క

## ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నసమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### పీ.ఆర్.టీ.యు మండల అధ్యక్షులు కుమార్

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని బీర్ పూర్ ఉన్నత పాఠశాలలో 2025 పీ.ఆర్.టీ.యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని పీ ఆర్ టీ యు మండల అధ్యక్షులు కుమార్ సంగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీ ఆర్ టీ యు తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు అన్ని రకాల జిపిఎఫ్, సరెండర్, టి ఎస్ జి ఎల్ ఐ. పెండింగ్ బిల్లులు చెల్లించాలని సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని తెలి పారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహిం చిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయు లకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభు త్వానికి సంఘం ప్రాతినిథం చేసిందన్నారు. 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో పీఆర్ టీ యు సంఘం ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో 25, 11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు బీర్పూర్ ప్రధాన కార్యదర్శి పెరి మంజునాథ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొలిచాలా సత్యరాజ్, జూపక సుదర్శన్, భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్, జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు సంగెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగాపూర్ గ్రామంలో క్షయ పరీక్షలు

చందుర్తి జూలై 17 ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో టీబి ముక్తి భారత్ అభియాన్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామంలో పలువురికి క్షయ పరీక్షలు నిర్వహించారు. అలాగే పలువురికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు, 21 మందికి తెమడ పరీక్ష లు.5 గురి కి ఎక్స్రే తీశారు. టిబి నివారణ, చికిత్స సంరక్షణ కోసం ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శశికల, ఏంఎల్ హెచ్ ఐశ్వర్య, పంచాయితీ కార్యదర్శికళా జ్యోతి,సూపర్వైజర్ గంగాధర్ ఏఎన్ఎం పుష్ప, రాధిక హెల్త్, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ ఎల్జీవో సంజీవ్, ఆశ వర్కర్లు గంగాజల, మానస, స్రవంతి, యశోద పాల్గొన్నారు.

## జమ్మికుంట బిజెపి పార్టీలో వర్గ పోరు లేదు

-- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో బిజెపి వర్గ పోరు అనే విషయం బుధవారం ఈటెల రాజేందర్ వర్గం సీక్రెట్ మీటింగ్ పెట్టుకుని వర్గ పోరు నడుస్తుందని తెలియజేశారు. అసలు బిజెపి పార్టీలో వర్గ పోరు అనేది ఉండదని, కావల్సుకుని పార్టీని బదనాం చేయడానికి తప్ప మరొకటి ఏమీ లేదని, పార్టీని నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుందని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం తెలిపారు.




# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ అన్నప్రసన్న కుమారి**
**- పారుపల్లిలో సందర్శించిన జిల్లా వైద్యాధికారిని, గ్రామంలో వైద్య శిబిరం**

*ముత్తారం, ప్రభాతవార్త.*

పరిసరాలను పరిశుభ్రత మనందరి బాధ్యతని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ అన్నప్రసన్న కుమారి అన్నారు. ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్నప్రసన్న కుమారి, జిల్లా క్షయ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కిరణ్, జిల్లా



మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు, జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ వాణిశ్రీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లల డ్రాప్ అవుట్ వెరిఫికేషన్ నిర్వహించారు. అదేవిధంగా యాంటి లార్వా రిమూవింగ్ చేపట్టి, శానిటేషన్ పనులను పరిశీలించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ, టిబి కేసులను ఫాలోప్ చేయాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను సందర్శించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో మండల వైద్యాధికారి 82 మందికి ఓపి నిర్వహించారు. 12 మంది నుంచి రక్త నమూనాలను సేకరించారు. శిబిరంకు వచ్చిన గ్రామస్తులతో మండల వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రేస్మని, శ్రీనివాస్, రమ, స్వప్న, సంధ్య, విజయ ఉన్నారు.

## తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు

**కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో సేవల నిలిపివేత- డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. నంద**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



తపాలా శాఖ నిర్వహణలో ఆధునీకరణ దిశగా మార్పులు తీసుకొస్తున్నట్లు పెద్దపల్లి డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.నంద తెలిపారు. పోస్టల్ రంగంలో సురక్షి తమైన సేవల కోసం ఆధునాతన సాంకేతిక విధానం అమలుకు రంగం సిద్ధం అయ్యిందని తెలిపారు. తపాలా కార్యాలయల పనితీరు మెరుగుపరిచేందుకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0తో అనేక రకాల సేవలను ఇంటి నుండే సెల్ఫోన్ ద్వారా సౌలభ్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ నూతన టెక్నాలజీని పెద్దపల్లి జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో జ్కులై 22వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కొత్త సాంకేతిక విధానాన్ని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఈనెల 18 నుండి 21 వరకు సేవలు నిలిపివేయబడతాయన్నారు. నూతన సాంకేతికతకు సంబంధించి పెద్దపల్లి డివిజన్‌లో 2 హెడ్ పోస్ట్ ఆఫీసులు, 41 సబ్ పోస్ట్ ఆఫీసులు, 332 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఖాతాదారులు గుర్తించాలని అన్ని సేవలు 22వ తేదీన పునర్ ప్రారంభమవుతాయని వివరించారు.



## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

*జూలపల్లి,ప్రభాతవార్త:*

పెద్దాపూర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని భూపాలపట్నం, నాగులపల్లి,చీమలపేట,తేలుకుంట విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే సంబంధించి డిపో మేనేజర్ తో మాట్లాడి ఈ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, బిజెపి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబసు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

202526 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 3వ, 5వ, తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జ్కులై 26లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని, వీటిలో 3 సీట్లు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడ్డాయని తెలిపారు.మూడవ తరగతిలోలి ఎరుకుల బాలురకు ఒకటి, ఐదవ తరగతిలోలి గోండు నాయక్ బాలురకు ఒక సీట్ పెండిరగ్ ఉందని వీటికోసం ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి పిఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో పిఆర్ఓగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్‌ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్‌ను బహూకరించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పిహెచ్‌డి సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పిహెచ్‌డి సాధించడం పట్ల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం అభినందించారు. అదేవిధంగా ఈడీ(కోల్ మూమెంట్) ఎస్‌డిఎం సుభాని, జిఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.

## ఓదెల ప్రభుత్వ కాలేజీలో ప్రత్యేక అధికారి ఆకస్మిక పర్యటన

*ఓదెల ప్రభాతవార్త.*



ఓదెల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి ఉడిత్యాల రమణారావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి ప్రభుత్వం అలాగే కమిషనర్ కృషిని వివరించారు. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీల సహకారంతో నీట్ /ఈఏపీ సెట్/సిఎల్ఏటి ఆన్లైన్ తరగతులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని అలాగే ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉత్తమ ఫలితాల కోసం క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని విద్యార్థుల మానసిక బలాన్ని పెంపొందించేందుకు పలు సూచనలు చేశారు అనంతరం కళాశాల అధ్యాపక బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించి అడ్మిషన్లు, వార్షిక ఫలితాలపై అవసరమైతే అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని, డ్రాప్అవుట్ లేకుండా చూడాలని ఆదేశించారు ప్రత్యేక టైం టేబుల్ ప్రకారం నీట్/ఈ ఏ పి సి ఈ టి తరగతుల నిర్వహణకు శ్రద్ధ తీసుకొని విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అధ్యాపక బృందం కృషి చేయాలని కోరారు.

## వారం రోజుల్లో ధరఖాస్తు దారుడికి పూర్తి సమాచారం ఇవ్వండి

**మంథని మున్సిపల్ కమిషనర్ కు ఆర్టీఐ కమిషన్ ఆదేశాలు**

*మంథని ప్రభాతవార్త*



మంథని మున్సిపాలిటీకి సంబంధించిన 2018 నుండి 2021 వరకు పలు వివరాల సమాచారం కొరకు అప్పటి మంథని మున్సిపల్ కమిషనర్ ను సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరగా, అసంపూర్తి సమాచారం తిరిగి సమాచార కమిషన్ ఆశ్రయించగా వారం రోజుల్లో పూర్తి సమాచారం ఫిర్యాదానికి ఇవ్వాలని కమిషన్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. యువర్ ఆర్టిఐ కార్యాలయంలో విచారణ అనంతరం కమిషన్ ఆదేశాలు జారీ చేశారనీ ఫిర్యాదు దారుడు హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తెలిపారు. అప్పటి కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయని మున్సిపాలిటీపై మరల కమిషన్ లో అప్పీల్ చేయగా దాదాపు 4 ఏండ్ల తర్వాత హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో విచారణ జరిగినట్లు ఆయన తెలిపారు.దీనిపై విచారణ జరిపిన సమాచార కమిషనర్ దేశాల భూపాల్ వారం రోజుల్లో పూర్తి సమాచారం ఫిర్యాదుదారునికి ఇవ్వాలని విచారణకు హాజరైన మంథని మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. వెంకన్న ఆదేశించారు.

## డిఈ నీ సన్మానించిన శ్రీనివాస్



*మంథని రూరల్ ప్రభాతవార్త*

ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ కు నూతనంగా బదిలీ, పదోన్నతిపై వచ్చిన డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్(డిఈ) సందెబోయిన శ్రీనివాస్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మొట్టమొదటిసారిగా గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంథని కి విచ్చేసిన డిఈ శ్రీనివాస్ కు కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపినారు. సహకార బ్యాంకు ద్వారా సంఘ సభ్యులకు, రైతులకు త్వరితగతిన రుణాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయశ్రీ, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## వార్త కథనానికి స్పందన

**- రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన ఆర్అండ్‌బి అధికారులు**






*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుంచి మంథనికి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. మంథని మండలం ధర్మారం గ్రామం వద్ద ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతల మయం అయ్యింది. దీనిపై 06.07.2025న వార్త జాతీయ దినపత్రికలో 'ప్రమాదకరంగా... ప్రధాన రహదారి' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించడం జరిగింది. స్పందించిన ఆర్అండ్‌బి అధికారులు గురువారం మరమ్మత్తు పనులు చేపట్టారు. మరమ్మత్తులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు అధికారులకు, కథనాన్ని ప్రచురించిన వార్త జాతీయ దినపత్రికకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెల్లో నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**పచ్చునూరులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట**

మానకొండూర్, ప్రభాతవార్త:



పల్లెల్లో నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. గురువారం మండలంలోని పచ్చునూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంలో భాగంగా నాలుగు 25 కెవిఏ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్స్, మరొక ట్రాన్స్ఫారమ్ 25కేవీఏ ట్రాన్స్ఫార్మర్ వ్యవసాయ బావిల కోసం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని 5 ఐదు విద్యుత్ ట్రాన్స్ఫారమ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పచ్చునూర్ స్వగ్రామంలో ప్రజలకు రైతులకు విద్యుత్ లోవోల్టేజ్ సమస్య లేకుండా ఐదు ట్రాన్స్ఫార్మర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పచ్చునూరు గ్రామాన్ని విద్యుత్ సమస్యలు లేని గ్రామంగా తీర్చి దిద్దుతామని దత్తత గ్రామంగా ఎంపిక చేసుకోవడం, అభివృద్ధి పనులతో పాటు ఎటువంటి విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరిస్తామని గ్రామాన్ని దత్తత తీసుకోవడం పట్ల విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామంలోని దళిత కాలనీలో ప్రతి ఇంటిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తామని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చా రు. అనంతరం కరీంనగర్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజ్ సమస్యను తీర్చడానికి ఐదు ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరిగినదని, ఊరిలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సమస్యారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ బావులకు కెపాసిటర్స్ బిగించుకొని నాణ్యమైన విద్యుత్తుని పొందాలని సూచించారు. అలాగే రైతులు ఎవరు ట్రాన్స్ఫార్మర్ యొక్క ఫీజులు మార్చు మార్చుకోవద్దని, అలాగే వ్యవసాయ బావుల వద్ద ఉన్నటువంటి ఐరన్ స్టాటర్ బాక్స్ లకు బదులుగా ప్లాస్టిక్ స్టార్టర్ బాక్సు లు మార్చుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇన్నస్తంబాలని ముట్టుకో రాదని, బట్టలు ఆరివేసే దండాలను ఐరన్ తీగకు బదులుగా ప్లాస్టిక్ తీగ మార్చుకోవాలని సూచించారు. ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతగా పనులు చేపట్టి విద్యుత్ ప్రమాదాలతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని కోరారు. ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన 1912 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఒడెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుపతి,జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, కనకం అశోక్, రొంటల లక్ష్మారెడ్డి, కరీంనగర్ రూరల్ డి. తిరుపతి కరీంనగర్ డిఈ టెక్నికల్ ఉపేందర్,అల్గునూరు ఏడిఈ శ్రీనివాస్, మానకొండూరు ఏఈ సత్యనారాయణ, అలుగునూర్ ఏఈ వీరాచారి, కాంగ్రెస్ నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, బాలగోని మల్లయ్య, సంపత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వీరయ్య, దాసరి స్వామి, మల్లయ్య, గుజ్జ ప్రభాకర్, బాపురావు, ఎడ్ల శ్రీధర్, గుడాల మహేందర్, సునీల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## బతికపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రభాతవార్త: పెగడపల్లి



మండలంలోని బతికపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెగడపల్లి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్యాధికారి డాక్టర్ అనూష, సూపర్వైజర్ జయశీల, ల్యాబ్ టెక్నీషియన్ కల్పన, రాజు, తిరుపతి, వైద్య సిబ్బంది సంధ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయానికి ఫ్యాన్లు బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురికి చెందిన లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి 4 వాల్ ఫ్యాన్లను బహుకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం శ్రీనివాస్ కు స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం చైర్మన్ జక్కు రవీందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, పప్పుల శ్రీనివాస్, రంగ హరినాథ్, రాపర్తి నర్సయ్య, గునిశెట్టి రవీందర్ ,కొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బారాస పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

ఎండపల్లి ప్రభాతవార్త



బారాస పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మండల నాయకులు పేర్కొన్నారు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని ముంజంపల్లి,మారేడుపల్లి గ్రామాల లో బారాస పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు,అనంతరం రెండు గ్రామాలలో గులాబీ జెండా ఎగురవేసి ఉద్యమకారులు నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో స్థానిక సమిష్టిగా పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలనీ,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ గతంలో కేసీఆర్ ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన పనులను గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలనీ వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల శ్రీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయంకు వెళ్లి మొక్కులు చెల్లిచుకున్నారు. పిల్లలు పోతారాజుల వేషాధారణ వేసుకొని నృత్యాలు చేస్తూ బోనాలతో తరలివెళ్లారు. కరస్పాండెంట్ చిప్ప భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చిప్ప సుజాత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

## శాన గొండలో సెంట్రల్ టీం పర్యటన

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండలములోని శానగొండ గ్రామము లో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో భాగంగా గురువారం సెంట్రల్ టీం పర్యటించారు ఈ సందర్భంగా మొదట శాన గొండ గ్రామమునకు వచ్చిన సెంట్రల్ టీం సభ్యులకు ఎంపీడీవో జి తిరుపతి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.సెంట్రల్ టీమ్ సభ్యులు యం. పి. డి. ఓ తో కలిసి గ్రామములో పర్యటన చేసి సెగ్రిగేషన్ షెడ్డు, గ్రామ పంచాయతీ భవనం, స్కూల్, అంగన్ వాడి కేంద్రములు, పల్లె దావఖానా, సోక్ పిట్, మ్యాజిక్ సోక్ పిట్ అలాగే ప్రతి ఇంటిలో మరుగు దొడ్లు వాడకములో ఉన్నదా లేదా గ్రామములో సానిటేషన్ సక్రమముగా నిర్వహించుచున్నారా లేదా అని సెంట్రల్ టీం సందర్శించినారు ఈ కార్యక్రమములో ఎంపీడీవో జి తిరుపతి,ఎం పి ఓ. యండి షబ్బీర్ పాష, సెంట్రల్ టీమ్ సభ్యులు కె జయంత్ ఎస్ బి ఎం ఐటిసి రాఘవులు, ఎస్ బి ఎం ఎంఐఎస్ రేణుక, గ్రామపంచాయతీ కార్యదర్శి రాంచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల చట్టాలు, మావోలను అంతం చేయడం ఎవరి తరం కాదు

- ఆపరేషన్ కగారు నిలిపివేయాలి
- ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ
- ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త

కమ్యూనిస్టు పోరాటాలతోనే కార్మిక హక్కులు, చట్టాల అమలు, పరిరక్షణ సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిలు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ భవన్లో సిపిఐ 4వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముందు పతాకావిష్కరణ సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ చేయగా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అమరుల స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలో మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం వ్యవహరించారు. ఈ మహాసభలలో సంతాప తీర్మానంతో పాటు సిపిఐ జిల్లా రాజకీయ రిపోర్టును జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు కలిగిన పార్టీ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పార్టీ అని, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పార్టీని కార్యకర్తలు రక్షిస్తే పార్టీ ప్రజాస్వామ్యన్ని రక్షిస్తుందని, సిపిఐలో ఉన్న అనుబంధ సంఘాలు, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. మావోలను అంతం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, సుప్రీం కోర్ట్ కేసును సుమోటో ద్వారా స్వీకరించి, మావోలపై కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న మారణకాండను నిలిపివేసేటట్లుగా ఆదేశాలు ఇవ్వాలని, ఆటవిక చట్టాన్ని అమలుపరుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నివారించాలని అన్నారు. సిపిఐ పార్టీ పెద్దపెల్లి జిల్లాలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడారు. పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శిగా తాండ్ర సదానందం...పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్, మోడి స్ఫూర్తిగా విద్యలో రాణించండి

### ❖సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో
### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






రాష్ట్రంలో తాను, బిజెపి పార్టీ శ్రేణులు ప్రజాసంగ్రామ యాత్రలో రాష్ట్ర నలుమూలాల తిరిగినప్పుడు ప్రత్యేక్షంగా పేదల కన్నీళ్లను చూసి తన హృదయంలో ముద్ర వేసుకున్నానని, ఈ పేదింటి విద్యార్థుల కోసం నా వంతుగా మొట్టమొదటి ఆస్తి ఎదైన అందించాలన్న దృడసంకల్పంతో ప్రధాని మోది ఆశీస్సులతో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వ పాఠశాల మైదానంలో అట్టహాసంగా ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, కరీంనగర్ డిఈవో శ్రీరాం మొండయ్య, హన్మకొండ డిఈవో వాసంతి, ఆర్డివో రమేష్‌బాబులు హజరైయ్యారు. మొదట వేదికపై జ్యోతిప్రజ్వలన అనంతరం ఏర్పాటు చేసిన

బహిరంగ సమావేశానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలోని పదోవ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హజరైయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఎక్కడకు వెళ్లిన విద్యార్థులు అవదుల్లేని ఆనందంతో కేరింతలు కొడుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేయాలని, ప్రజాసంగ్రామ యాత్రలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని బండి అన్నారు. తాను ప్రజాసంగ్రామ యాత్ర చేస్తున్న సమయంలో ఎంతో మంది విద్యార్థులు కాళ్లకు చెప్పులేకుండా ఎర్రటి ఎండలో నడుస్తూ, పాఠశాలలకు వెళ్తున్న బాధకరమైన దృశ్యాలను తాను కళ్లార చూసినప్పుడు తన మనస్సుకు బాధేసిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు బండి సంజయ్ చేతుల మీదుగా 11వందల పైచిలుకు సైకిళ్లను పంపిణీ చేసారు. విద్యార్థులకు ఈ వయస్సులో మొట్టమొదటి ఇష్టమైన ఆస్తి సైకిల్ అని, ఆ ఆస్తిని నేనే మీకు అందజేస్తున్నానని బండి అన్నారు. భారత ప్రదాని నరేంద్రమోది ఇస్తున్న ఈ కానుకను (గిఫ్ట్) సక్రమంగా వినియోగించుకోండి అంటూ బండి సంజయ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. బిజెపికి ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం గొప్ప కార్యాక్రమాన్ని చేయాలని ప్రధాని మోది పదే పదే స్ఫూర్తిదాయకమైన సందేశం ఇస్తుంటారని బండి గుర్తు చేసారు. ఆయన



పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంట్ వర్గంలోని ప్రభుత్వ స్కూల్‌లలో టెన్త్ చదివే విద్యార్థులందరికి ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాల్లో సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు హుజురాబాద్‌లో పంపిణీ చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ సైకిళ్ల పంపిణీ ఇది నా సొంత ఆస్తి కాదని, ప్రభుత్వ నిధులు అంతకన్న కాదని, పలువురు స్వచ్ఛంద సంస్థలు దయార్ధ హృదయులు ఇచ్చిన సిఎస్ఆర్ (కార్పోరేషన్ సోషల్ రెస్పాన్స్) ఫండ్స్‌తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి, పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామన్నారు.

### ❖సైకిల్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందంటే..?

నిరుపేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయాలన్న ఆలోచన రావడానికి నేను పేదరికం నుండి వచ్చిన. నాకు చిన్నప్పుడు సైకిల్ తొక్కాలని కోరిక మెండుగా ఉండేది. కొనేస్థోమత లేకుండే. మా నాన్నను పదే పదే అడిగితే 15పైసలు ఇచ్చేవారు. ఆ పైసలతో గంటసేపు సైకిల్ కిరాయికి తీసుకుని సైకిల్ తొక్కేవాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తన చిన్ననాటి జ్ఞాపకాన్ని గుర్తు తెచ్చుకున్నారు. తాను ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు 1650 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన. పాలమూరులో యాత్ర చేస్తున్న సమయంలో ఓ ఊరికి వెళ్లి కూలీలకు కలిసిన. ఆ పక్కనే ఉన్న గుడిసెను చూసి, ఇది కూలిపోయే గుడిసె ఆ ఇంట్లో ముసలమ్మ, ఆ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నారు. స్కూల్‌కు వెళ్లడంలేదని అతడిని పిచ్చోడిగా ముద్ర వేసారు. ఆ పిల్లవాడిని చూస్తే.. చాలా ఆక్టివ్‌గా కనిపించిండు. ఆ పిల్లవానితో ముచ్చటించినప్పుడు నువ్వు స్కూల్‌కు పోవాలంటే ఏం చేయాలి..? నీ ఫ్రెండ్స్ ఎవరు..? అని అడిగినప్పుడు సార్ నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిళ్లు ఉన్నాయి. నేను సైకిల్ తొక్కాలని వెళ్తే.. నన్ను దగ్గరకు రానివ్వడంలేదు. అందుకే నాకు స్కూల్‌కు వెళ్లాలని లేదు. మీరు సైకిల్ ఇప్పిస్తే స్కూల్ వెళ్తానని ఆ పిల్లవాడు అనడం తన మనస్సులో నాటుకుపోయిందన్నారు. వెనువెంటనే సైకిల్ షాపుకు వెళ్లి సైకిల్ ఇప్పించా.. అనాటి నుండి ఆ పిల్లవాడు పాఠశాలకు వెళ్తున్నాడు. మన ప్రాంతంలో కూడా చిన్న చిన్న పల్లెలు, గ్రామాల నుండి పాఠశాలకు వెళ్లడానికి నడిచిపోయే విద్యార్థులను చూసి, వారికి సైకిల్ అందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చానన్నారు. మోది ప్రభుత్వం విద్యారంగానికి 68వేల 728 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఒక లక్ష 28వేల 650 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమన్నారు. భారత ప్రభుత్వం బేటి బచావో.. బేటి పడావో.. సమగ్ర శిక్ష అభియాన్, సహాకేంద్రం విద్యకోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు నవోదయ, ఎకలవ్య, సైనిక్ స్కూల్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులంత కష్టపడి, ఇష్టంతో చదివి తల ఎత్తుకునేలా ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ప్రధాని నరేంద్రమోది పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుని వచ్చి ఎదిగిన నాయకుడని వారిని అశయంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. త్వరలోనే భారత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కెజీ నుండి 6వ తరగతి వరకు మోది కిట్స్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మండలాల వారిగా సైకిళ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు హుజురాబాద్ ఎసిపి వి మాధవి, ఎమ్మార్వో కనుకయ్య, ఎంఈవో శ్రీనివాస్, బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ బోయినపల్లి ప్రవీన్‌కుమార్, జిల్లా సెక్రటరి నర్సింహరాజు, ఆకుల రాజేందర్, ఎర్రబెల్లి సంపత్‌రావు, పుప్పాల రఘు, శీలం శ్రీనివాస్‌లతో పాటు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థినుల ఆరోగ్యంపై కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం లక్షీ ్మపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యంపై డాక్టర్లతో మాట్లాడిన అనంతరం, చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి అపాయం లేదని, ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ రావు తదితరులు ఉన్నారు.



# బీసీలకు కాంగ్రెస్ పెద్దపీట

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం చాలా గొప్ప విషయమని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల నిర్ణయానికి మద్దతుగా ధర్మపురి పట్టణంలో నియోజకవర్గానికి చెందిన బీసీలు గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లక్ష ్మణ్ కుమార్ తో పాటు ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పాలించి ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయిందని విమర్శించారు. బీసీల సంక్షేమాన్ని బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని బీసీలపై అభిమానం ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడితే ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ పాలనలో పార్టీ ఫిరాయింపులు, వ్యక్తిగత ద్వేషాలకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అధికారులు సమన్వయంతో
# భూ వివాదాలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణలకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహశీల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. అటవీ ప్రాంతంలో చిన్న చిన్న అభివృద్ధి పనులకు అవసరమైన మరమ్మత్తు పనులకు అనుమతులు సకాలంలో జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్, జిల్లా అటవి శాఖ అధికారి శివయ్య, అసిస్టెంట్ 2డెరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత సత్యం

ఓదెల ప్రభాత వార్త

ఓదెల నివాసి గాండ్ల సత్యం.53 ప్రమాదవశాత్తు నిన్న 16.7.25 బుధవారం మరణించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానం పై అవగాహన కల్పించడంతో, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో వి ఎల్ పి టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపినారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారుడు రాజు, కూతురు లావణ్య ,రవళి లకు , సహకరించిన ముద్దసాని కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు బోడకుంటి చిన్న స్వామి, బోడకుంటి శంకరయ్య లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ , ఓదెల ప్రతినిధులు మేర్గు. సారంగం, ఇప్పునపల్లి వెంకటేశ్వర్లు ,క్యాతం మల్లేశం మండల అధ్యక్షులు కోంద్ర.వేణు క్యాతం వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**అంతర్గాం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన**



గోదావరిఖని, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని, పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పొట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. నేను వేములవాడ విడిచి పట్నంలో ఉండే నాయకుడిని కాదని అన్నారు. తాను నిత్యం ప్రజల కోసమే పని చేస్తున్నానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ రొండి రాజు, డిఎం సివిల్ సప్లయి రజిత, తహశీల్దార్లు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులున్నారు.

# నాలాలను ఆక్రమిస్తే చర్యలు

**మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎవరైనా నాలాలను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల అర్బన్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైవ్ క్లీనింగ్ శానిటేషన్ లో భాగంగా విస్తృతంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. గురువారం రోజున జగిత్యాల అర్బన్ లో ఎల్ ఎల్ గార్డెన్ వెనకాల 27వ వార్డు నాలా సమస్యల గురించి పరిశీలించారు వాటర్ సరిగా వెళ్తుందా లేదా . ఇల్లీగల్ అక్రమ కట్టడాలు ఉన్నట్లయితే కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయాలి నీటిపారుదల శాఖకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశించారు.ధరూర్ క్యాంప్ రామాలయం దగ్గర మేజర్ జంక్షన్ నాల లు ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలి సూచించారు. ధరూర్ కెనాల్ దగ్గర రోడ్ ప్రమోషన్ అయిన దానిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్. చింతకుంట చెరువు వాటర్ బయటకు వెళ్ళుట కొరకు నాలా లు మరియు రాజీవ్ చౌరస్తా కూడలిలో పరిశీలించారు డ్రైనేజీ లలో చెట్లు ముళ్ళ పొదలు.వేస్టేజ్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ గా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.రామాలయం పక్కన ఉన్న ప్రభుత్వభూములు (18వ వార్డు) పెద్ద నాలా, ఎస్సారెస్పీ కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లాకలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని, ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాలమున్సిపల్ కమిషనర్ స్పందన, నీటిపారుదల శాఖ ఖాన్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహం పై సిసిఎస్ పోలీసుల దాడి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై రాజు తమ సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ యొక్క తనిఖీలు ఇద్దరు మహిళలు ఇద్దరు యువకుల ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం జగిత్యాల పట్టణ పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ యొక్క దాడిలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ వినోద్,రమేశ్, కమలాకర్,సాజిద్ పాల్గొన్నారు

# విద్యార్థులు అస్వస్థకు గురి కావడం చాలా బాధాకరం

**ఇప్పటికి సంబంధిత మంత్రి స్పందించకపోవడం విచారం**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లక్మపూర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్ 30 మందికి పైగా విద్యార్థినిలకు అస్వస్థత సంఘటన పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు..గురుకులంలో కలుషిత ఆహారం తిని 30 మందికి పైగా విద్యార్థినిలకు అస్వస్థత సంఘటన చాలా బాధాకరం అని అన్నారు ఈ సంఘటన పై ఆ శాఖ మంత్రి ఇప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు..రాష్ట్రంలో గురుకుల, సంక్షేమ పాఠశాలలు అధ్వానంగా తయారయ్యాయి. ప్రభుత్వ అలసత్వం, అధికారుల నిరక్ష్యంతో ఏడాదిలోనే గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది.ప్రభుత్వంలో సంబంధిత శాఖలకు మంత్రి ఉన్న లేనట్లేనా అని ప్రశ్నించారు.సాంఘిక సంక్షేమ, మైనారిటీ, గిరిజన శాఖ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కేటాయించిన తర్వాత ఒక్క గురుకుల పాఠశాలను సందర్శించి లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు..రాష్ట్రంలో ఎప్పుడు ఏ గురుకుల వసతి గృహంలో ఏ వార్త వినాల్సి వస్తుందో అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.బీఆర్ఎస్ హయాంలో గురుకుల విద్యాలయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులాల్లో విద్యాబోధన చేసింది.తెలంగాణ గురుకులాలు దేశానికి దిక్సూచిగా మారాయి. పిల్లలను గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో చదివించేందుకు తల్లిదండ్రులు పోటీపడ్డారు. కానీ కాంగ్రెస్ ఏడాది పాలనలో గురుకులాలు గాడితప్పాయి. అన్నమో రామచంద్రా అంటూ విద్యార్థులు రోడ్డెక్కి తున్నారు..ఏదైనా ఘటన జరిగినప్పుడు నామమాత్రపు విచారణకు ఆదేశించడంతో సరిపెట్టకుండా సమస్యకు మూల కారణాలు తెలుసుకుని, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసిన స్వర్ణకార సంఘం జిల్లా నూతన కమిటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో నూతన స్వర్ణకార జగిత్యాల జిల్లా కమిటీ సభ్యులు జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు మూగల మారుతి ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రం లో మాజీ మంత్రివర్యులు, మాజీ మంత్రి శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో సన్మానించిచారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి నూతన స్వర్ణకార జిల్లా అధ్యక్షుడు మారుతి జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారువారి వృత్తి పరంగా ప్రభుత్వం ద్వారా సహాయం అందించేల కృషి చేస్తానని తెలిపారు...ఈ కార్యక్రమంలో బులియన్ మాజీ అధ్యక్షుడు భూషణం, బులియన్ మాజీ కోశాధికారి లక్ష్మీనారాయణ, సంఘ సభ్యులు సత్యనారాయణ, రాజేందర్, వేణు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం ముఖ్య కార్యకర్తలకు శిక్షణా తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త

సిపిఎం పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.ముత్యం రావు వ్యవహరించగా, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య బోధించారు. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు కౌర్ లింగారెడ్డి క్లాసుల ప్రారంభోపన్యాసం చేశారు. పెద్దపల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల రాజకీయ శిక్షణా తరగతులు ఈ నెల 20 వరకు కొనసాగుతాయని అన్నారు. ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, బి.గణేష్, ఎస్.రవీందర్, డి.కొమురయ్య, ఎం.శ్రీనివాస్, ఎం.సారయ్య, కె.అశోక్, ఎన్.బిక్షపతి, నాయకులు తుమ్మల రాజా రెడ్డి, రాజమౌళి, అరవింద్, వి.సురేష్, సందీప్, ఎద్దు కుమార్, ప్రశాంత్, వెంకటస్వామి, బి.సతీష్, రవి, ఫైముద, భాగ్య లక్ష్మి, పావని, మహేశ్వరి, రమణ, హలీమా, సంజీవ్, పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.